సాక్షి 24|7

శ్రీకాకుళం

బుధవారం 3-1-2018

జగడాల జన్మభూమి!



టెక్కలి మండలం తలగాం గ్రామంలో వైస్ ఎంపీపీ రామకృష్ణను నిలదీస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు వెంకటేశ్వరరావు

- అశ్రిత పక్షపాతంపై నిరసన !
- 'జన్మభూమి–మాఊరు'లో బాధితుల గళం
- జన్మభూమి కమిటీల ఆగడాలపై పలు ఫిర్యాదులు
- సంక్షేమ పథకాలు అందట్లేదని బాధితుల ఆవేదన
- సముదాయించలేక అధికార పార్టీ నేతలు, అధికారుల అవస్థ
- పలుచోట్ల పోలీసు పహారా మధ్య కార్యక్రమాలు

జన్మభూమి-మాఊరు కార్యక్రమం జిల్లాలో ప్రారంభమైన తొలిరోజే ప్రజల నుంచి నిరసనలు వెల్లువెత్తాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు మానస పుత్రిక జన్మభూమి కమిటీల ఆగడాలపై గళమెత్తారు. అధికార పార్టీ నాయకుల అశ్రిత పక్షపాతంతో ఎదురవుతున్న ఇబ్బందులపై నిలదీశారు. వారిని సముదాయించడానికి అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులే కాదు అధికారులు కూడా నానా అవస్థలుపడ్డారు. స్థూలంగా తొలిరోజైన మంగళవారం నిరసనల మధ్య కార్యక్రమాలు ముగిశాయి.

శ్రీకాకుళం పాతబస్టాండ్: తొలిరోజు జన్మభూమి సభలు గందరగోళంగా సాగాయి. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ప్రతి మండలంలోనూ రెండు బృందాలతో ఈ సభలు నిర్వహించాల్సి ఉంది. అయితే తొలి రోజు ఆలస్యంగానే సభలు ప్రారంభమయ్యాయి. గత నాలుగు జన్మభూమి సభల్లో మొత్తం 2,70,883 వినతులు ప్రజల నుంచి వచ్చాయి. వాటిలో ఎక్కువగా రేషన్‌కార్డులు, ఇళ్లు, పింఛన్లు, సంక్షేమ పథకాలు, రాయితీ రుణాలతో పాటు గ్రామాల్లో నెలకొన్న సమస్యలపైనే వినతులు ఉన్నాయి. ఆ వినతుల్లో సగానికి పైగా పరిష్కారం కాకపోవడంతో ఆ ప్రభావం మంగళవారం నుంచి ప్రారంభమైన ఐదో విడత జన్మభూమి కార్యక్రమాలపై

- మిగతా 2లో


'లక్ష్మీ' కళ



ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సారవకోట మండలం చీడిపూడి వెంకటేశ్వర స్వామి ఆలయంలోని లక్ష్మీదేవి ప్రాంగణాన్ని కరెన్సీ నోట్లతో మంగళవారం అలంకరించారు. సుమారు లక్ష రూపాయల కొత్త 500, 200, 50 నోట్లను అలంకరణ కోసం వినియోగించినట్టు కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే లక్ష్మీదేవి విగ్రహాన్ని నాణేలతో అలంకరించారు. -సారవకోట



సర్కిల్ సేవలు నిల్!



శ్రీకాకుళంలో జలవనరుల శాఖ సర్కిల్ కార్యాలయం

- ఆచరణలోకి రాని మంత్రి అచ్చెన్న ప్రకటనలు

సాక్షి ప్రతినిధి శ్రీకాకుళం: శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు ఉమ్మడిగా బొబ్బిలిలో కొనసాగుతున్న జలవనరుల శాఖ సర్కిల్ కార్యాలయం సిక్కోలుకు తీసుకొస్తామంటూ మూడున్నరేళ్లుగా టీడీపీ నాయకులు, మంత్రులు హామీలు ఇస్తూనే ఉన్నారు. 2016 నవంబర్‌లో ఈ కార్యాలయం ఏర్పాటు కోసం పాలనాపరమైన అనుమతి

- మిగతా 2లో

'ఇరిగేషన్ సర్కిల్ కార్యాలయం శ్రీకాకుళానికి తెచ్చాం. తెల్లారి నుంచే విధులు మొదలవ్వాలి. సిబ్బంది కూడా తక్షణమే విధుల్లో చేరాలి..' ఇదీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గత ఏడాది నవంబర్ 24న శ్రీకాకుళంలో ఇరిగేషన్ సర్కిల్ కార్యాలయం ప్రారంభ కార్యక్రమంలో చేసిన ప్రకటనలు. అయితే నేటికి నలభై రోజులైనా అవేవీ పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చలేదు. నలభయ్యేళ్ల సిక్కోలు ప్రజల కలను సాకారం చేశామని, సర్కిల్ కార్యాలయం సాధకులం తామేనని మంత్రి చెప్పకున్నారు. హడావుడిగా ప్రారంభం జరిగినా సిబ్బంది నియామకం సక్రమంగా లేదు. బొబ్బిలితో సంబంధం తెగిపోలేదు. సర్కిల్ కార్యాలయం సేవలు అందని ద్రాక్షగానే మిగిలిపోయాయి.

శ్రీకాకుళం | బుధవారం | జనవరి | 3 | 2018 సాక్షి

జగడాల 'జన్మభూమి'!

▶మొదటిపేజీ తరువాయి

కనిపిస్తోంది. పలుచోట్ల పోలీసుల పహారా మధ్య నిర్వహించారంటే పరిస్థితి అర్థమవుతోంది. కొత్తూరు మండలంలో ప్రజలు సభను వ్యతిరేకించడంతో అధికారులు సభ పూర్తి కాకుండానే వెనుదిరిగారు. పలాసలో ఒక్క పూటతోనే సభను ముగించారు. టెక్కలి నియోజవర్గంలో టీడీపీకి ఓటేసినా తమకు ఇళ్లు మంజూరు కాలేదంటూ పలువురు నిరసన తెలిపారు. నరసన్నపేటలో చివరకు జన్మభూమి కమిటీ సభ్యులు కూడా అసంతృప్తిని వ్యక్తం చేశారు.



సరుబుజ్జిలి మండలం ఇసుకలపాలెంలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

తొలిరోజు సంగతులిలా...

- శ్రీకాకుళం నియోజకవర్గంలోని శ్రీకాకుళం నగరంలో ఆదివారంపేట, హడ్కో కాలనీల్లో నిర్వహించిన జన్మభూమి సభల్లో జన్మభూమి కమిటీ సభ్యుల తీరుపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కమ్యూనిటీ హాల్‌ను గ్రంథాలయం కోసం ఇస్తే కొంతమంది సొంత అవసరాలకు వాడుకోవడంపై నిలదీశారు. గార మండలంలో తూతూ మంత్రంగానే కార్యక్రమం జరిగింది. గతంలో ఇచ్చిన వినతుల పరిస్థితి ఏమిటని పలువురు నిలదీశారు.
- పాలకొండ నియోజకవర్గంలో సర్వత్రా నిరసనలు, నిలదీతలతోనే జన్మభూమి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. పాలకొండ మండలం లుంబూరు గ్రామంలో పింఛన్లు రద్దు చేశారంటూ టీడీపీలో ఇరువర్గాల మధ్య చోటుచేసుకున్న వివాదం కాస్తా కొట్లాటకు దారితీసింది. వెలగవాడఎస్సీ కాలనీలో సౌకర్యాలు లేవంటూ వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ బి.పుష్ప అధికారులను, ప్రజాప్రతినిధులను నిలదీశారు. బోయ, వాల్మీకిలను ఎస్టీల్లో చేర్చొద్దంటూ సీతంపేటలో వినతిపత్రాలు అందించారు. వీరఘట్టం, భామిని మండలాల్లో పలుచోట్ల జన్మభూమి కమిటీల ఆగడాలపై ప్రజలు ధ్వజమెత్తారు.
- పాతపట్నం నియోజకవర్గంలోని ఎల్.ఎన్.పేట మండలంలో కరకవలస, పెద్దకొల్లివలస పంచాయతీల్లో జన్మభూమి నిర్వహించారు. రేషన్‌కార్డులు, పింఛన్లు, రైతు రథాలు, కాలనీ ఇళ్లు అధికార పార్టీ వారికే ఇస్తున్నారని కరకవలస గ్రామసభలో ప్రజాప్రతినిధులను, అధికారులను ప్రజలు నిలదీశారు. పాతపట్నం మండలంలో తిడ్డిమిలో ఉపాధి హామీ వేతనాలు అందటంలేదని వేతనదారులు ప్రశ్నించారు. స్మశానానికి రహదారి నిర్మాణం కోసం గ్రామస్థులు అడిగారు. హిరమండలం మండలంలో కొండ రాగోలు, ఎం.ఎల్.పురం గ్రామాల్లో ఎంపీటీసీ అల్లు కృష్ణారావు గత జన్మభూమిలో విన్నవించిన సమస్యల పరిష్కారం కాలేదని, రైతులకు రుణమాఫీ జరగలేదని ప్రశ్నించారు. కొత్తూరు మండలంలోని బలదలో మరుగుదొడ్లు నిర్మించని లబ్దిదారులకు రేషన్ సరుకులు ఇవ్వకపోవడంపై ప్రజలు అధికారులను నిలదీశారు. ఒక దశలో గందరగోళం నెలకొంది. దీంతో అధికారులు వెనుదిరిగారు.
- టెక్కలి నియోజకవర్గంలోని టెక్కలి మండలం తలగాం గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు హనుమంతు వెంకటేశ్వరరావుతో పాటు గ్రామస్థులంతా ఏకమై నిరసన తెలిపారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందలేదని, గత జన్మభూమిలో ఇచ్చిన వినతులకు దిక్కు లేకుండా పోయిందంటూ అధికారులను నిలదీశారు. దీంతో రసాభాసా చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో వైస్ ఎంపీపీ హెచ్.రామకృష్ణకు, వెంకటేశ్వరరావుకు మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. దీంతో గ్రామస్థులు వేదిక వైపు వచ్చేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. పాతనౌపడ గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో తాను టీడీపీకి ఓటు వేశానని, అయినా ఇల్లు మంజూరు చేయలేదంటూ అక్కరపెల్లి చిన్నారావు అనే వ్యక్తి ప్రశ్నించారు. దీంతో పోలీసులు అడ్డుకుని అతన్ని బలవంతంగా తోసివేశారు. ప్రభుత్వ భూమిని అధికార పార్టీ నాయకులు కబ్జా చేస్తున్నారంటూ సర్పంచ్ జీరు వైకుంఠరావు, గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేశారు.
- ఎచ్చెర్ల నియోజకవర్గంలోని రణస్థలం మండలం మహంతిపురం సభలో ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నా పింఛన్లు, ఇళ్లు, రేషన్ కార్డులు మంజూరు చేయటంలేదంటూ ప్రజలు నిలదీశారు.
- నరసన్నపేట నియోజకవర్గంలో నరసన్నపేట మండలం తామరాపల్లిలో కొందరు మహిళలు పక్కాఇళ్ల నిర్మాణం కోసం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తిని ప్రశ్నించారు. పోలాకి మండలం డీఎల్‌పురంలో ఒక జన్మభూమి సభ్యుడు అర్జునరావు అధికార పార్టీలో ఒక వర్గానికే పనులు జరుగుతున్నాయంటూ సభ నుంచి వాకౌట్ చేశాడు.
- పలాస నియోజకవర్గం కాశీబుగ్గలో సమావేశాలకు ప్రజలు రాకపోవడంతో మెప్మా, ఐకేపీ తరపున అధిక సంఖ్యలో మహిళలను తీసుకువచ్చారు. పలాస మండలం అల్లుకోలలో 'పింఛన్లు ఇస్తాం రండి' అని ప్రచారం చేయడంతో పింఛనుదారులే హాజరయ్యారు.
- రాజాం నియోజకవర్గం లో వంగర మండలంలోని వీవీఆర్‌పేటలో అధికారులను ప్రజలు నిలదీశారు. సంతకవిటి మండలంలోని గుళ్ల సీతారాంపురం, బిళ్లాణి గ్రామాల్లో అర్హులకు పింఛన్లు అందట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తలతంపరలో తాగునీటి పైపులైన్ ఏర్పాటు విషయంలో ఇరువర్గాలు బాహాబాహీకి దిగాయి.
- ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని కంచిలి మండలం కత్తివరం గ్రామంలో పింఛన్లు మంజూరులో వివక్ష ప్రదర్శిస్తున్నారని, అలాంటప్పుడు ఈ జన్మభూమి సభలు ఎందుకంటూ సర్పంచ్ ప్రతినిధి దుర్గాసి ధర్మారావు, గ్రామస్థులు అధికారుల్ని ప్రశ్నించారు. ఇచ్ఛాపురం మండలంలోని డొంకూరు సభలో స్థానిక ఎమ్మెల్యే బెందాళం అశోక్ ముందు మత్స్యకారులు తమ సమస్యల్ని ఏకరువుపెట్టారు.

'సర్కిల్' సేవలు నిల్!

▶మొదటిపేజీ తరువాయి

ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ జీవో తెచ్చినందుకే మంత్రి అచ్చెన్నాయుడు సహా అధికార పార్టీ నాయకులు జలవనరుల శాఖ అధికారులు, సిబ్బందితో సన్మానాలు కూడా పొందారు. ఈ సంబరాల తర్వాత ఏడాది గడిచిపోయినా కార్యాలయం మాత్రం శ్రీకాకుళంలో ప్రారంభం కాలేదు. దీనిపై అనేక విమర్శలు రావడంతో చివరకు గత ఏడాది నవంబర్ 24న సర్కిల్ కార్యాలయం ప్రారంభించారు.

'సర్కిల్' చాలా కీలకం...

జలవనరుల శాఖ సర్కిల్ కార్యాలయం పరిధిలో రెగ్యులర్ డివిజన్, స్పెషల్ కన్‌స్ట్రక్షన్ డివిజన్, స్పెషల్ ఇన్వెస్టిగేషన్ డివిజన్, స్పెషల్ మైనర్ ఇరిగేషన్ విభాగాలతో పాటు తోటపల్లి బ్యారేజీ ప్రాజెక్టు కూడా ఉంది. సాగునీటి ప్రాజెక్టుల సర్వే, ప్రాజెక్టుల ప్రతిపాదనలు, శాఖాపరమైన పర్యవేక్షణ, కాంట్రాక్టర్ల బిల్లుల మంజూరు అంశాలతో పాటు సిబ్బంది సర్వీసు సంబంధిత పనులన్నీ ఈ సర్కిల్ కార్యాలయంతోనే ముడిపడి ఉన్నాయి. ఆ పనుల కోసం అధికారులు, సిబ్బంది విజయనగరం జిల్లాలోని బొబ్బిలికి వెళ్లి రావడానికి వ్యయప్రయాసల దృష్ట్యానే శ్రీకాకుళం జిల్లాకు ప్రత్యేకంగా సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేయాలనే డిమాండు దశాబ్దాలుగా వస్తోంది. వాస్తవానికి శ్రీకాకుళం జిల్లా నుంచి 1979వ సంవత్సరంలో కొన్ని ప్రాంతాలను వేరుచేసి విజయనగరం జిల్లాను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. కానీ ఈ రెండు జిల్లాలకు సంబంధించిన జలవనరుల శాఖ సర్కిల్ కార్యాలయం మాత్రం బొబ్బిలిలోనే ఉండిపోయింది. చివరకు శ్రీకాకుళం జిల్లాకు ప్రత్యేకంగా సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం 2016 నవంబరు 4వ తేదీన 106 జీవో జారీ చేసింది. జిల్లా కేంద్రమైన శ్రీకాకుళంలో కార్యాలయం ఏర్పాటు, ఇతరత్రా సౌకర్యాల కల్పన కోసం రూ.1.86 కోట్ల నిధులు కూడా మంజూరు చేసినట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. కానీ తర్వాత బడ్జెట్‌లో నిధుల కేటాయింపు జరగలేదు. చివరకు సర్కిల్ కార్యాలయం కోసం తాత్కాలికంగా వంశధార అతిథిగృహం పక్కనున్న వంశధార ప్రాజెక్టు సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్‌ఈ) క్వార్టర్స్ భవనాన్నే అధికారులు ఎంపిక చేశారు. పాత భవనమే అయినా హడావుడిగా ముస్తాబు చేశారు. దీన్నే మంత్రి అచ్చెన్న గత నవంబర్ 24న ప్రారంభించారు. కానీ కార్యాలయంలో ముఖ్యమైన సిబ్బంది నియామకం జరగలేదు. అంతేకాదు కార్యాలయ నిర్వహణకు అవసరమైన ఫర్నిచర్, స్టేషనరీ, కంప్యూటర్లనూ పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయలేదు.

పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాల్సి ఉంది



జలవనరుల శాఖకు సంబంధించిన అన్ని ఫైళ్లూ బొబ్బిలిలోని సర్కిల్ కార్యాలయం ద్వారానే మాకు వస్తున్నాయి. నేను కూడా ఇన్‌చార్జ్‌గానే బాధ్యతలు చూస్తున్నా. సిబ్బంది నియామకానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. శ్రీకాకుళంలోని కొత్త సర్కిల్ కార్యాలయంలో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాల్సి ఉంది. – టీవీ శేషగిరిరావు, ఎస్‌ఈ, బీఆర్‌ఆర్ వంశధార ప్రాజెక్టు

'సర్కిల్' కార్యాలయంలో పోస్టులు...

సిబ్బంది	కేటాయింపు	నియామకం
ఎస్‌ఈ	1	1 (ఇన్‌చార్జ్)
డీఎస్‌ఈ	1	1 (ఇన్‌చార్జ్)
డీఈఈ	2	1 (ఇన్‌చార్జ్)
ఏఈఈ	6	4(ఇన్‌చార్జులు)
టెక్నికల్ ఆఫీసర్	1	1 (ఇన్‌చార్జ్)
ఏటీవో	2	1
జేటీవో	4	–
టెక్నికల్ అసిస్టెంట్స్	2	–
ఎన్‌టీపీఏ	1	–
సూపరింటెండెంట్	1	1
సీనియర్ అసిస్టెంట్స్	5	2
జూనియర్ అసిస్టెంట్స్	7	2
డేటా ఎంట్రీ ఆపరేటర్లు	3	2
రికార్డు అసిస్టెంట్	1	1
ఆఫీస్ సబార్డినేట్స్	10	1
మొత్తం	47	18

తూతూ మంత్రంగానే...

శ్రీకాకుళంలోని జలవనరుల శాఖ ప్రాంగణానికి ఆనుకొని ఉన్న టెన్నిస్ కోర్టు స్థలంలో సర్కిల్ కార్యాలయ భవనం నిర్మాణానికి అధికారులు ప్రతిపాదించారు. కానీ నిధులు కేటాయించకపోవడంతో తాత్కాలికంగా ఎస్‌ఈ క్వార్టర్స్ భవనానికే ముస్తాబు చేసి సర్కిల్ కార్యాలయం బోర్డు తగిలించారు. భవనమే కాదు సిబ్బంది నియామకం సహా అన్నీ తాత్కాలిక ఏర్పాట్లతోనే ప్రభుత్వం సరిపెట్టేస్తోంది. 47 పోస్టులు కేటాయించగా కేవలం 18 మందిని మాత్రమే ఇప్పటి వరకూ నియమించింది. కీలకమైన పోస్టుల్లో ఇన్‌చార్జ్‌లే కొనసాగుతున్నారు.

వంశధారకు నిధులు తెచ్చింది ధర్మానే

- మంత్రి అచ్చెన్నాయుడు



కలెక్టర్ ధనంజయరెడ్డిని సన్మానిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు, చిత్రం జేసీ చక్రధరబాబు

శ్రీకాకుళం రూరల్: వంశధార ప్రాజెక్టు కోసం నిధులు తెచ్చింది మాజీమంత్రి ధర్మాన ప్రసాదరావు అని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మండలంలోని బైరి గ్రామంలో 5వ విడత జన్మభూమి కార్యక్రమాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వంశధార కోసం 972 కోట్ల రూపాయల నిధులను ధర్మాన తీసుకురావడం చాలా గొప్ప విషయమన్నారు. నిర్వాసిత గ్రామాలను కలెక్టర్ కె.ధనంజయరెడ్డి, జాయింట్ కలెక్టర్ కేవీఎన్ చక్రధరబాబు చాకచక్యంగా వ్యవహరించి ఖాళీ చేయించారని కొనియాడారు. వంశధార ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. 6,700 నిర్వాసిత కుటుంబాలను తరలించి పునరావసం కల్పించామన్నారు. వంశధార పూర్తయితే ప్రతీ గ్రామంలో రెండు పంటలకు సాగునీరు అందుతోందన్నారు. కరకట్టల నిర్మాణం, వంశధార, నాగావళి నదుల అనుసంధానంతో జిల్లా సస్యశ్యామలం కానుందన్నారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి మాట్లాడుతూ జన్మభూమిలో ప్రజలంతా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. కలెక్టర్ కె ధనంజయరెడ్డి మాట్లాడుతూ మరుగుదొడ్లను నిర్మించుకొని ఆరుబయట మలవిసర్జనకు స్వస్తి పలకాలన్నారు. వంశధార నిర్వాసిత గ్రామాలను ఖాళీ చేయించేందుకు కృషి చేసిన కలెక్టర్, జేసీలను ఈ సందర్భంగా మంత్రి సత్కరించారు.

పలువురు సీఐలకు బదిలీ

విజయనగరం టౌన్: పట్టణంలో పలు విభాగాల్లో పని చేస్తున్న సీఐలకు బదిలీ చేస్తూ విశాఖ రేంజ్ డీఐజీ శ్రీకాంత్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా స్పెషల్ బ్రాంచ్‌లో పని చేస్తున్న బివి.జగన్నాథరాజు టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు, జిల్లా స్పెషల్ బ్రాంచ్‌లో చేస్తున్న జి.రఘుశ్రీనివాస్‌ను డీసీఆర్‌బీకి, డీసీఆర్‌బీలో పనిచేస్తున్న జి.రామకృష్ణను జిల్లా స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ చేశారు. ఈ మేరకు వీరందరూ మంగళవారం విధుల్లో చేరారు.

హత్యా... ఆత్మహత్యా!

● గురవాం వద్ద యువకుడు అనుమానాస్పద మృతి ● రోడ్డున పడిన కుటుంబం

రాజాం సిటీ: కొత్త సంవత్సరం తొలిరోజునే ఆ ఇంట్లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఉదయాన్నే లేచిన తన కుమారుడు ఎప్పటిలాగే పనులకు వెళ్లి తిరిగి ఇంటికి చేరలేదు. అతని స్నేహితుల ద్వారా క్షేమంగా ఉన్నాడనే సమాచారం తెలుసుకున్న ఆ కుటుంబీకులు హాయిగా నిద్రకు ఉపక్రమించారు. అయితే తెల్లవారగానే తన కొడుకు మృతిచెందాడనే చేదు నిజాన్ని ఆ తల్లి వినాల్సిన పరిస్థితి ఏర్పడింది. మండలంలోని గురవాం గ్రామంలో ఏర్పడిన విషాదఘటన ఇది. వివరాలు ఇలా ఉన్నాయి. గురవాం గ్రామానికి చెందిన పాలవలస సావిత్రమ్మకు రాజు కుమార్(20) అనే కుమారుడు ఉన్నాడు. తల్లీ కుమారులు ఇద్దరూ కష్టపడుతూ ఇంటిని నెట్టుకొస్తున్నారు. సావిత్రమ్మకు రాజుకుమార్‌తో పాటు మరో ఇద్దరు కుమార్తెలు ఉండగా పెద్ద కుమార్తెకు వివాహం చేసి చిన్న కుమార్తె వివాహం నిమిత్తం పైసా పరక కూడబెడుతున్నారు. తల్లి కూలీ పనులు చేస్తూ కాలం నెట్టుకొస్తుండగా కుమారుడు రాజుకుమార్ గ్రామ సమీపంలోని పోలీప్యాక్స్(గోనెసంచుల ఫ్యాక్టరీలో) రోజువారీ కూలీగా పనిచేస్తున్నాడు. ఎప్పటిలాగానే సోమవారం ఉదయం హడావుడిగా ఫ్యాక్టరీకి అని బయలుదేరాడు. సాయంత్రం 5 గంటలకు తిరిగి రావాల్సిన కుమారుడు రాకపోవడంతో పాటు ఉదయం భోజనం, మధ్యాహ్న భోజనం కూడా చేయలేదు. దీంతో కుటుంబీకులు ఆందోళన పడ్డారు. ఇంతలో గ్రామంలోని రాజుకుమార్ స్నేహితులను వారు సంప్రదించగా అతని స్నేహితుల వద్ద ఉన్నాడని వారు చెప్పడంతో కుటుంబీకులు కొంతమేర ఊపిరి పీల్చుకున్నారు. న్యూఇయర్ కావడంతో ఎక్కడో ఉండి ఉంటాడని ఊహించారు. కుమారుడు కోసం చూసి నిద్రకు ఉపక్రమించారు. మంగళవారం తెల్లవారక ముందే గ్రామానికి చెందిన కొంతమంది బహిర్భూమికి వెళ్లారు. అక్కడ రాజుకుమార్ మృతదేహాన్ని గుర్తించారు. మృతుడి తల్లి సావిత్రమ్మకు సమాచారం అందించగా సావిత్రమ్మతో పాటు రాజు బంధువులు సంఘటనా స్థలానికి చేరుకొని బోరున విలపించారు. విషయం తెలుసుకున్న రాజాం పట్టణ సీఐ వేణుగోపాలనాయుడుతో పాటు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని ఆరా తీశారు. కుటుంబీకుల వద్ద వివరాలు తీసుకొని కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజాం సామాజిక ఆస్పత్రికి తరలించారు.


రాజుకుమార్ మృతదేహం


రోదిస్తున్న కుటుంబీకులు


రాజుకుమార్(ఫైల్)

దిక్కు కోల్పోయిన కుటుంబం

ఏడేళ్ల క్రితమే రాజుకుమార్ తండ్రి గజేంద్రనాయుడు మృతిచెందాడు. అప్పటి నుంచి రాజుకుమార్ తన కష్టార్జితంతో కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటున్నాడు. ఈ తరుణంలో ఆ కుటుంబంపై మృత్యువు తీరని వేదనను మిగిల్చింది. రాజుకుమార్ మృతితో కుటుంబం రోడ్డునపడింది.

అనుమానాలెన్నో...

రాజుకుమార్ మృతి వెనుక పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాజుకుమార్ మృతదేహం అతడు పనిచేస్తున్న ఫ్యాక్టరీకి ఎదురుగా ఉన్న నీలగిరి తోటల్లో ఒక చెట్టుకు ఉరివేసుకునే విధంగా కనిపించింది. నీలగిరి మొక్కకు ఎలా ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిఉంటాడనేది అనుమానంగా మారింది. ఈ చెట్లు సాధారణంగా నిటారుగా పెరుగుతాయి. రాజుకుమార్ మృతదేహం ఉన్న చెట్టుకు చిన్నపాటి కొమ్మ మాత్రమే ఉంది. ఈ కొమ్మ రాజుకుమార్ బరువును ఎలాకాస్తుందనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. మరోవైపు రాజుకుమార్ సోమవారం ఉదయం ఇంటివద్ద భోజనం చేయకపోగా మధ్యాహ్నం కూడా ఇంటికి భోజనానికి రాకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఈయన అసలు ఫ్యాక్టరీకే వెళ్లకపోవడం మరింత అనుమానాలకు బలం చేకూరుస్తుంది. ఇదిలావుండగా రాజుకుమార్ మృతికి సంబంధించి అతని కుటుంబీకులు పోలీసులకు రెండు రకాలుగా ఫిర్యాదుచేసినట్టు స్థానిక సీఐ తెలిపారు. తన కుమారుడు నీలగిరితోటలో ఆత్మహత్యకు పాల్పడినట్లు గుర్తించామని ఒక ఫిర్యాదురాగా, స్నేహితులపై అనుమానం ఉన్నట్టు మరో ఫిర్యాదు చేసినట్టు సీఐ పేర్కొన్నారు. ఈ మేరకు అనుమానాస్పద కేసుగా నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

అన్నదమ్ములు అదృశ్యం


కొమర నారాయణ

మందస: మండలంలోని ఉద్దాన ప్రాంతమైన టి.గంగువాడ గ్రామానికి చెందిన అన్నదమ్ములిద్దరూ ఇటీవల కనిపించడంలేదని తల్లిదండ్రులు కొమర జగ్గమ్మ, నీలాకరి మంగళవారం విలేకరులకు తెలిపారు. మందస పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. కొమర పరమేశు(30), కొమర నారాయణ(28) మానసికంగా బాధపడుతున్నారని, ఇంటి నుంచి ఎటువెళ్లిపోయారో తెలియడంలేదన్నారు. ఎవరైనా గుర్తిస్తే సెల్: 9177514474 అనే నంబరుకు తెలియజేయాలని కోరారు.

అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు

ఇచ్ఛాపురం రూరల్: వరినూర్పు యంత్రం తిరగబడి మృతి చెందిన దక్కత జానికమ్మ, తిప్పన కూర్మమ్మ, కొచ్చెర్ల తులసమ్మ మృతదేహాలకు మంగళవారం సాయంత్రం ఇచ్ఛాపురం సామాజిక ఆస్పత్రిలో శవపంచనామా నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు, బంధువులు అశ్రునయనాల మధ్య గ్రామానికి చెందిన శ్మశానంలో దహన సంస్కారాలు జరిపారు. మృతిచెందిన ముగ్గురూ స్నేహితులే కావడంతో మూడు మృతదేహాలను ఒకే శ్మశాన వాటికలో దహన సంస్కారాలు నిర్వహించారు. అంతిమయాత్రలో మృతుల బంధువుల రోదనతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. వైఎస్సార్ సీపీ మండల సమన్వయకర్త పిట్ట ఆనంద్, కార్యదర్శి రాంపత్ని చిట్టిబాబులు బాధిత కుటుంబాల్ని ఓదార్చి తమ సంతాపాన్ని తెలిపారు. ఇదిలావుండగా ప్రమాదానికి కారణమైన వరినూర్పు యంత్రం యజమాని, డ్రైవర్ పరపటి పరుశురాంపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై జీవన్ కుమార్ తెలిపారు.


మూడు మృతదేహాలకు ఒకే చోట చేస్తున్న దహన సంస్కారాలు

పోలీసు లాంఛనాలతో...

రణస్థలం: శ్రీకాకుళం జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందుతూ బ్రెయిన్ స్ట్రోక్‌తో సోమవారం మృతి చెందిన ట్రైనీ కానిస్టేబుల్ పిల్లా సుబ్బారావు అంత్యక్రియలను పోలీసు లాంఛనాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమం మృతుని స్వగ్రామం రణస్థలం మండలం వల్లభరావుపేటలో మంగళవారం నిర్వహించారు. అడిషినల్ ఎస్పీ పి.పనసారెడ్డి, డీపీటీసీ ఆర్ఐ కె.రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది గాలిలోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. పార్థివదేహానికి పూలమాలవేసి గౌరవ వందనం అర్పించారు. ఈ అంత్యక్రియల్లో జె.ఆర్.పురం సీఐ వై.రామకృష్ణ, ఎస్సై వి.సత్యనారాయణ, సర్పంచ్ గురాన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


పోలీసు లాంఛనాలతో జరుగుతున్న సుబ్బారావు అంత్యక్రియలు

విద్యార్థి అదృశ్యం



సారవకోట: కె.జె.పురం పంచాయతీ జగన్నాథపురం గ్రామానికి చెందిన మన్నెల హరి(12) అదృశ్యమైనట్టు అతని నాన్నమ్మ చిల్లెమ్మ స్థానిక పోలీసు స్టేషన్లో మంగళవారం ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. పాతపట్నం మండలం తెంబూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న హరి గత నెల 28న పాఠశాలకు వెళ్లివస్తానని చెప్పి నేటికీ తిరిగి రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నట్టు చెప్పారు.

డొంకూరు తీరానికి చేరిన ఒడిశా విద్యార్థి మృతదేహం

ఇచ్ఛాపురం రూరల్: మండలంలో డొంకూరు సముద్ర తీరానికి ఒడిశా రాష్ట్రానికి చెందిన ఓ యువకుడి మృతదేహం మంగళవారం కొట్టుకువచ్చింది. మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు ఒడిశా పోలీసులకు విషయం చెప్పడంతో వారు వచ్చి మృతదేహాన్ని తీసుకెళ్లారు. వివరాలు ఇలావున్నాయి. నూతన సంవత్సరం సందర్భంగా డొంకూరుకు ఐదు కిలో మీటర్ల దూరంలో ఉన్న ఒడిశా రాష్ట్రం స్వర్ణాపురం(అనంతపురం బీచ్)లో సోమవారం పిక్నిక్ సందడి నెలకొంది. ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లా అస్కాకు చెందిన ఎస్.అజయ్‌సహాని(22), ప్రదీప్ మహంతి(22) అనే యువకులు సముద్రంలో గల్లంతైనట్టు సోమవారం రాత్రి గొలంత్రా పోలీసు స్టేషన్‌లో కేసు నమోదయింది. అయితే మంగళవారం సాయంత్రం డొంకూరు తీరప్రాంతానికి ప్రదీప్ మహంతి మృతదేహం కొట్టుకురావడంతో స్థానికులు గుర్తించారు. విషయం పోలీసులకు తెలియడంతో ఒడిశా పోలీసులు వచ్చి మృతదేహాన్ని తీసుకువెళ్లారు. ఇంకా అజయ్‌సహానీ మృతదేహం దొరకలేదని పోలీసులు తెలిపారు. వరుసకు అన్నదమ్ములైన వీరు చెన్నై భరత్ యూనివర్సిటీలో డిగ్రీ చేస్తున్నట్టు బంధువులు తెలిపారు.


ప్రదీప్ మహంతి మృతదేహం

భవిష్యం



మేషం: వ్యయ ప్రయాసలు. బంధువులతో మాటపట్టింపులు. దేవాలయాలు సందర్శిస్తారు. అనుకోని ఖర్చులు. వృత్తి, వ్యాపారాలలో ఇబ్బందులు.

వృషభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. మిత్రుల నుంచి ధనలాభం. విలువైన వస్తువులు సేకరిస్తారు. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు పనిభారం తగ్గుతుంది.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. పనుల్లో జాప్యం జరగవచ్చు. కష్టపడ్డా ఫలితం ఉండదు. కుటుంబ సభ్యులతో విభేదాలు రావచ్చు. వ్యాపార, ఉద్యోగాలు మందకొడిగా సాగే అవకాశం ఉంది.

కర్కాటకం: విద్యార్థులకు అనుకూల సమాచారం. విందువినోదాలు. కార్యసిద్ధి. పరిచయాలు పెరుగుతాయి. వ్యాపారాలలో ఊహించని లాభాలు. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: మిత్రులతో కలహాలు. కొత్త రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ పరుస్తాయి.

కన్య: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. శుభవార్తలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: సన్నిహితులతో వివాదాలుసర్దుబాటు కాగలవు. ఆర్థికాభివృద్ధి. పనుల్లో పురోగతి. శుభకార్యాలకు హాజరవుతారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృశ్చికం: ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యయప్రయాసలు. కుటుంబసభ్యులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాధారణంగా ఉంటాయి.

ధనుస్సు: మిత్రులతో మాటపట్టింపులు. శ్రమాధిక్యం. పనులు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

మకరం: ఇంటాబయటా అనుకూలం. కొత్త విషయాలు తెలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. ఉద్యోగులు సమర్థత చాటుకుంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

కుంభం: వ్యవహారాలలో విజయం. ఆహ్వానాలు రాగలవు. ఆస్తి వివాదాల నుంచి విముక్తి. సంఘంలో గౌరవం. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొత్త అవకాశాలు.

మీనం: మిత్రులతో కలహాలు. దూర ప్రయాణాలు. కుటుంబంలో ఒత్తిడులు. ఆలయాల సందర్శన. వ్యాపారులకు ఒత్తిళ్లు. ఉద్యోగులు పనిభారంతో సతమతమవుతారు.

– సింహంభట్ల సుబ్బారావు

సేవలు

సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం	ఆదివారం
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

జిల్లా అధికారుల ఫోన్ నంబర్లు

కె.ధనుంజయరెడ్డి	కలెక్టర్	9849903786
చక్రధరబాబు	జాయింట్ కలెక్టర్	9490612828
సీఎం త్రివిక్రమవర్మ	ఎస్పీ	9440795800
వీబీ నిర్మలాగీతాంబ	జిల్లా జడ్జి	223810, 222406
పి.రజనీకాంతరావు	ఏజేసీ	9490612836
బి.కృష్ణ భారతి	డీఆర్ఓ	9490612829
ఎంవీ రాజు	ఏఓ,రిమ్స్	8978544266
డాక్టర్ రత్నకుమారి	అడిషనల్ డీఎంహెచ్ఓ, శ్రీకాకుళం	9849654064
డీవీ ప్రసాద్	ఏజీఎం, డీసీసీబీ, శ్రీకాకుళం	9160018914
ఎండీ వాసుదేవన్	ఏజీఎం,నాబార్డు, శ్రీకాకుళం	221379
కె.తిరుమలరావు	ఏఎస్పీ	9440795801
	అసిస్టెంట్ డైరెక్టర్, డీఎల్టీసీ,	9290175734
రూపేష్	అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్	7893653556
ఆర్వీఆర్ పట్నాయక్	ఏ సీ ఆఫ్ లేబర్, శ్రీకాకుళం	9492555041,
ఎం.రవికిరణ్	ఏడీ అగ్రికల్చర్ (రెగ్యులర్)	8886614008
వి.జయరాజ్	ఏడీ పశుసంవర్ధకశాఖ, శ్రీకాకుళం.	9989932799
కె.రాజగోపాలరావు	ఏడీ పశుసంవర్ధకశాఖ, టెక్కలి.	9440348538
సీహెచ్ స్వామిరంగయ్య	ఏడీ ఏపీజీఎల్ఐ	9848780347
వై.లక్ష్మణరావు	ఏడీ, డిజబుల్ వెల్ఫేర్	9618404382
జీవీఎస్ వరప్రసాద్	ఏడీ, హ్యాండ్‌లూమ్స్	8008705681
ఎంఏ రహీం	ఏడీ, హార్టికల్చర్,	8374449986
వైవీ శ్యాంకుమార్	ఏడీ, మార్కెటింగ్	9505517215
కేఎల్వీ ప్రసాద్	ఏడీ, మైన్స్ టెక్కలి	9010268781
కె. సత్యారావు	ఏడీ,సెరీకల్చర్, శ్రీకాకుళం	9866699169
శ్యామలాదేవి	ఏసీ,దేవాదాయశాఖ	9491000669
జనార్ధన	సీఈఓ, డీసీసీబీ,	9160018939
వీవీఆర్ఎస్‌మూర్తి	సీఈఓ, సెట్‌శ్రీ,	9849909078
నగేష్	సీఈఓ, జిల్లా పరిషత్,	7674938699
టి. హనుమంతరావు	చైర్మన్, ఏపీజీవీబీ,	220731
పి.జగన్మోహనరావు	చైర్మన్, ఇండియన్ రెడ్‌క్రాస్	9440195900
ఎం.శివరామన్‌నాయకర్	చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్	9849901469
రాణిమోహన్	వాణిజ్యపన్నులశాఖ అధికారి,	9949992178
ఎస్.వెంకటరావు	సీపీఓ, ఐసీడీపీ,	8008922636
జగదీష్‌బాబు	డీఈ, రిమ్స్	9603434057
ఎంఎస్ శ్రీనివాసరావు	డీఈ, ఆర్‌డబ్ల్యూఎస్	8886999995
కేయూపీ రమణి	డీఎం, మార్క్‌ఫెడ్	8978381831
షేక్ సలామ్	డీఎఫ్ఓ (సోషల్ ఫారెస్ట్రీ)	9440810123
లోహితాస్యుడు	డీఎఫ్ఓ(టెరిటోరియల్)	9440810037
పి.మహేశ్వరరావు	డీజీఎం, బీఎస్ఎన్ఎల్ (టెక్నికల్)	9490105199
బీఎల్ఎన్ ప్రసాద్	డైరెక్టర్, రిమ్స్, శ్రీకాకుళం–	9701501067
డీడీజీ ముల్లెర్	జిల్లా ఆడిట్ ఆఫీసర్	9848779541
వీరాస్వామి	జిల్లా ఆస్పత్రుల సమన్వయాధికారి	8008553350
బి.మల్లేశ్వరరావు	ఇంటర్మీడియెట్ ఆర్ఐవో	9440816001
బి.శ్రీనివాస్‌కుమార్	డీఎస్‌డీఓ	7680075375

తిరుమల సమాచారం



తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

- ఉచిత గదులు – ఖాళీ లేవు
- రూ.50 గదులు – 05 ఖాళీ ఉన్నాయి
- రూ.100 గదులు – 20 ఖాళీ ఉన్నాయి
- రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

- సహస్ర దీపాలంకరణ –ఖాళీ లేవు
- వసంతోత్సవం – ఖాళీ లేవు
- ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు
- **బుధవారం ప్రత్యేక సేవ:సహస్రకలశాభిషేకం**

ఆదిత్యుని సమాచారం



- అరసవల్లి శ్రీసూర్య నారాయణస్వామికి బుధవారం తెల్లవారు జామున 4 గంటలకు సుప్రభాత సేవ. అనంతరం ఉషఃకాలార్చన, మంత్రపుష్పం, బాల భోగం, నిత్యపూజలు.
- 6 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం, నిత్యప్రసాదం పంపిణీ.
- 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సూర్యనమస్కారాల సేవ. ● 8:30 నుంచి 11 గంటల వరకు అష్టోత్తర, శతనామ పూజలు.
- నవగ్రహ మండపంలో నవగ్రహాలకు నిత్యార్చనలతోపాటు జపధ్యానాలు, ప్రత్యేక పూజలు.
- స్వామివారి పరివార దేవతలైన మహాగణపతికి ప్రత్యేక పూజలు.
- మధ్యాహ్నం 12 గంటలకు నిత్యాన్నదానం.
- 12 గంటలకు మహారాజభోగం.
- 2 నుంచి 3:30 గంటల వరకు స్వామివారి పవళింపుసేవ. ● సాయంత్రం 6 గంటలకు మంత్రపుష్పం, మంగళహారతి. ● రాత్రి 7:30 గంటలకు ఏకాంతసేవ. ● 8 గంటలకు పవళింపు సేవ.

శ్రీముఖలింగం సమాచారం



- శ్రీముఖలింగేశ్వరునికి బుధవారం ఉదయం ఐదు గంటలకు సుప్రభాతసేవ, అనంతరం లోక కల్యాణార్థం ఆలయ ధర్మకర్త పర్లాఖిముండి రాజావారి పేరిట ఏకవారాభిషేకం.
- 12:30 గంటలకు రాజావారి అన్నభోగం.
- ఒంటిగంట నుంచి రెండు వరకూ కవాటు బంధనం.
- 2 గంటల నుంచి సర్వదర్శనాలు
- సాయంత్రం 5:30 గంటలకు పూజలు, నీరాజనం,మంత్రపుష్పం.
- అనంతరం స్వామివారికి క్షీరాన్న భోగం.
- రాత్రి 8 గంటలకు పవళింపు సేవ.

సింహాచలం సమాచారం



● ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవ, 5 గంటలకు ఆరాధన ● ఉదయం 7 నుంచి దర్శనాలు ప్రారంభం ● ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు రాజభోగం (దర్శనాలు నిలుపుదల) ● మధ్యాహ్నం 12.15 నుంచి 2.30 వరకు దర్శనాలు ● మధ్యాహ్నం 2.30 నుంచి 3 వరకు విరామం● మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 7 వరకు దర్శనాలు ● రాత్రి 7 నుంచి 8.30 వరకు ఆరాధన ● రాత్రి 8.30 నుంచి 9 వరకు దర్శనాలు

గమనిక : రోజూ ఉదయం సుప్రభాత సేవలో పాల్గొనే భక్తులు రూ.100 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. ఉదయం, రాత్రి జరిగే ఆరాధన సేవల్లో పాల్గొనే భక్తులు రూ.200 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. అంతరాలయంలో అష్టోత్తర పూజలో రూ.200 టికెట్ (కపుల్) తీసుకుని పాల్గొనవచ్చు. ప్రతి గురువారం జరిగే స్వర్ణపుష్పార్చనకు భక్తులు రూ. 1,116 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు.

శ్రీకూర్మం సమాచారం



- శ్రీకూర్మనాథాలయంలో బుధవారం ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ, నిత్యాభిషేకం, నిత్యార్చన, ప్రాభోదిక, తిరువారాధన, మంగళాశాసనం, బాలభోగం, సర్వదర్శనం ● మధ్యాహ్నం 12 గంటలకు రాజభోగం
- రాత్రి 7 గంటలకు నిత్యతిరువారాధన, మంగళాశాసనం
- రాత్రి 8 గంటలకు పవళింపుసేవ

బులియన్

విశాఖపట్నం	
బంగారం(24సి. 10గ్రా.)	30,220–00
బంగారం(22సి. 10గ్రా.)	28,100–00
వెండి (కిలో)	39,900–00

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100 గుడ్లు)

విశాఖపట్నం	రూ. 380.00
విజయనగరం	రూ. 384.00
శ్రీకాకుళం	రూ. 384.00

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
₹ 100	₹155	₹ 175

శ్రీకాకుళం వాతావరణం

గరిష్టం	కనిష్టం
27.0°	17.5°

నేడు: తేలికపాటి గాలులు వీస్తాయి. ఉదయం సన్నగా మంచుపడుతుంది. ఆహ్లాదంగా ఉంటుంది. మధ్యాహ్నం పొడిగా, సాయంత్రం నిర్మలంగా ఉంటుంది.
గరిష్టం 28డి. కనిష్టం: 18డి.

రేపు : సన్నగా గాలులు వీయవచ్చు. మంచు పడవచ్చు. మధ్యాహ్నం పొడిగా, సాయంత్రంగా ఉండవచ్చు.
గరిష్టం 28డి. కనిష్టం: 18డి.

శుక్రవారం: గాలులు వీయవచ్చు. ఉదయం మంచుపడవచ్చు. మధ్యాహ్నం చల్లగా, సాయంత్రం నిర్మలంగా ఉండవచ్చు. గరిష్టం: 28డి. కనిష్టం : 18డి.

బుల్లితెర


www.sakshi.com

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 పాండు
ఉ.09.30 కొడుకు
మ.12.00 అన్నయ్య
సా.06.00 నాయకుడు
రా.09.00 శ్రీరామ్



మూవీస్ నౌ
ఉ.08.55 థోర్
మ.01.35 ద మాస్క్
మ.03.15 డై అనదర్ డే
సా.05.30 ఫైనల్ డెస్టినేషన్ 3
రా.09.00 రష్ అవర్ 3




హెచ్‌బీవో
ఉ.06.00 మునిచ్
ఉ.08.47 ద అకౌంటెంట్
మ.01.47 టవర్ ఆఫ్ డెత్
సా.05.01 ఐరన్ మ్యాన్
రా.09.00 సూసైడ్ స్క్వాడ్



స్టార్ మూవీస్
ఉ.08.16 ద వోల్వరిన్
ఉ.10.40 జూటాపియా
మ.12.38 ప్రిడేటర్
సా.04.43 కుంగ్‌ఫు పాండా 3
రా.09.00 స్పైడర్-మ్యాన్



మా మూవీస్
ఉ.07.00 రామదండు
ఉ.09.00 ఎస్.పి.పరశురాం
మ.12.00 మొదటి సినిమా
సా.06.00 నువ్వు లేక నేను లేను
రా.09.00 మన్మథ



జీ సినిమా
ఉ.04.45 షాదీ సే పెహ్లే
ఉ.08.30 దిల్‌దార్: ద ఆర్య
ఉ.11.28 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2
రా.11.54 త్రిపుర

మా తాగునీటి సంగతేంటి?

- జన్మభూమిలో నిజామాబాద్ ఎస్సీ కాలనీ ప్రజల ఆవేదన

గార: 'తాగేందుకు నీరే ఇవ్వని వారు మరుగుదొడ్లు కట్టించుకోమని చెబుతున్నారు' అంటూ నిజామాబాద్ ఎస్సీ కాలనీ సభ్యులు జన్మభూమి సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలో జన్మభూమి సమావేశాలు నాలుగు పంచాయతీల్లో ప్రారంభం కాగా నిరసన మధ్యనే కార్యక్రమం జరిగింది. చివరకు పోలీసులు జోక్యం చేసుకుంటే గానీ సమావేశాలు సజావుగా సాగని పరిస్థితి ఏర్పడింది. నిజామాబాద్ పంచాయతీలో జన్మభూమి సమావేశంలో ఎస్సీకాలనీకి చెందిన దుమ్ము సింహాద్రి, లోకేష్, వెంకటరావు తదితరులు ఈ సమస్యపై అధికారులను నిలదీశారు. దీంతో ఆగ్రహించిన టీటీపీ నాయకులు, అధికారులు ప్ర శ్నించిన వ్యక్తులను ఆ సమావేశం నుంచి దూరంగా తీసుకువెళ్లారు.



నిజామాబాద్ జన్మభూమిలో నిలదీసిన ఎస్సీలను అడ్డుకుంటున్న పోలీసులు

బందరువానిపేట పంచాయతీలో జరిగిన జన్మభూమిలో గతంలో మత్స్యకారులను ఎస్టీలో చేరుస్తామని చెప్పారని, హామీని నిలబెట్టుకోవాలని మత్స్యకారులను ఎస్టీలో చేర్చాలని కోరుతూ వినతిపత్రంను వైఎస్సార్‌సీపీ నాయకుడు, ఎంపీటీసీ ప్రతినిధి గుంటు లక్ష్మయ్య అందించారు.

అగ్ర నాయకులకు షాక్!

శ్రీకాకుళం: తెలుగుదేశం పార్టీ శ్రీకాకుళం నగర అధ్యక్షుడు మాదారపు వెంకటేష్ ఆ పార్టీ అగ్రనాయకులకు షాక్ ఇచ్చారు. ఆదివారంపేటలో ఎస్వీ రమణమాదిగ ఆధ్వర్యంలో సభ ప్రారంభం కాగా స్థానికులు అధికార పార్టీ నాయకులను నిలదీయడం ప్రారంభించారు. వారికి సర్దిచెప్పి సభను కొనసాగించేందుకు ప్రయత్నించినా వారు చల్లబడకపోవడంతో అర్ధంతరంగా సభను ముగించారు. ఈ సమయంలో పార్టీ నగర అధ్యక్షుడు మాదారపు వెంకటేష్ అక్కడకు రాగా ఆయన్ను సైతం స్థానికులు నిలదీశారు.

వార్డులోని జన్మభూమి కమిటీ సభ్యులు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ మహిళలు ఏకరువు పెట్టారు. దీంతో వెంకటేష్ పాత కమిటీని రద్దు చేస్తున్నామని ప్రకటించి కొత్తగా కమిటీని ఏర్పాటు చేస్తున్నామని చెప్పి అక్కడే ఉన్న ఆరుగురు పేర్లను ప్రకటించారు. నిబంధనల ప్రకారం ఉన్న కమిటీని రద్దు చేసే అధికారం గానీ, కొత్త కమిటీ ఏర్పాటు అధికారం గానీ నగర పార్టీ అధ్యక్షునికి ఉండవు. ఎమ్మెల్యే ద్వారా ఇన్‌చార్జి మంత్రికి సిఫార్సు చేస్తే ఆయన దాన్ని ఆమోదించడం, రద్దుచేయడం చేయవచ్చు. కానీ నగర అధ్యక్షుడే స్వయంగా కమిటీని ప్రకటించడంపై ఆ పార్టీ నేతలు గుర్రుమంటున్నారు.

జన్మభూమిలో నిలదీత



జన్మభూమిలో నిలదీస్తున్న మాజీ కౌన్సిలర్ రామ్మోహన్‌రావు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ప్రజలకు ఏ ప్రభుత్వం ఏం చేసిందో అందరికీ తెలుసని ప్రత్యేకంగా వాళ్లకి వివరించి చెప్పాల్సిన అవసరం లేదని మాజీ కౌన్సిలర్ ఆబోతుల రామ్మోహన్‌రావు అన్నారు. శ్రీకాకుళం నగరంలో హడ్కో కాలనీలో పార్కులో మంగళవారం మాఊరు– జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈయన మాట్లాడుతూ పార్కులో ఉన్న కమ్యూనిటీ హాల్‌ను గ్రంథాలయానికి తాత్కాలికంగా ఇచ్చామని దాన్ని సొంతం చేసుకోవడం సరికాదన్నారు. గ్రంథాలయానికి ప్రత్యేకంగా నాలుగున్నర సెంట్ల స్థలాన్ని ధర్మాన ప్రసాదరావు మంత్రిగా ఉన్నప్పుడే కేటాయించారని భవన నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్మంచుకోవాలన్నారు. కమ్యూనిటీ హాల్‌ను గ్రంథాలయంగా వాడుకోవడంతో కాలనీలో మహిళలు, స్థానిక ప్రజలు సభలు, సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు.

జన్మభూమిలో బైరి వాసుల ఇబ్బందులు



జనాల మధ్యలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లు

శ్రీకాకుళం రూరల్:

మండలంలోని బైరి గ్రామంలో జన్మభూమి గ్రామ సభ ఆలస్యంగా ప్రారంభమైంది. దీంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఉదయం 8గంటలకు ప్రారంభం కావాల్సిన జన్మభూమి కార్యక్రమం పదిగంటల తర్వాత మొదలైంది. పదకొండు గంటల మధ్యలో మంత్రి అచ్చెన్నాయుడు వేదికపై కూర్చున్నాక ఎవరూ కదలకూడదని హుకుం జారీ చేశారు. దీంతో సభకు వచ్చిన వారు ఇబ్బందులు పడ్డారు. పోలీసులు జనాల మధ్యలోకి వెళ్లి వారిని కూర్చోబెట్టారు. కార్యక్రమంలో జన్మభూమి ప్రత్యేకాధికారి విక్రాంత్, రెవెన్యూ డివిజనల్ అధికారి బి దయానిధి, తహసీల్దార్ మురళీధర్‌రావు, ఎంపీడీఓ బి.శైలజ, ఎంపీపీ గొండు జగపతి, సర్పంచ్ చిన్నారావు పాల్గొన్నారు.

అరసవల్లిలో విద్యుత్ మరమ్మతు పనులు

అరసవల్లి:

అరసవల్లిలోని కీలక ప్రాంతాల్లో మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అరసవల్లి ప్రధాన రోడ్డు నుంచి రామమందిరం– బొంపాడ వీధి, బ్రాహ్మణవీధి, ప్రఖ్యాత సూర్యదేవాలయ ప్రాంగణం సహా అన్ని ప్రాంతాల్లోనూ విద్యుత్ సరఫరా బంద్ అయ్యింది. తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ పవర్ డెవలప్‌మెంట్ స్కీం (ఐపీడీఎస్)లో భాగంగా రానున్న అరసవల్లిలో విద్యుత్ మరమ్మతు పనులను శాఖ సిబ్బంది చేపట్టారు. దీంతో ఈ విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ఈ వీధుల్లో దాదాపుగా 10 డ్యామేజి పోల్స్, కండక్టర్లను తొలగించి, వాటి స్థానంలో కొత్త స్తంభాలను, ఎల్‌టీ లైన్లను ఏర్పాటు చేశారు. డి–1 పరిధిలో ఉన్న ఈ ప్రాంతంలో విద్యుత్ పనులను ఏఈ సురేష్ పర్యవేక్షించగా, కాంట్రాక్టరు పాపారావు పనులను చేపట్టారు. అయితే ప్రసిద్ధ సూర్యదేవాలయానికి ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పూర్తిగా జనరేటర్‌తోనే ఆలయంలో గడపాల్సి వచ్చింది.



బ్రాహ్మణవీధిలో కొత్త విద్యుత్ స్తంభం వేసిన దృశ్యం

సూర్యదేవాలయానికి కొత్త విద్యుత్ లైన్లు

ఐపీడీఎస్ పథకంలో భాగంగా అరసవల్లి సూర్యనారాయణ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో సరికొత్త విద్యుత్ లైన్ల ఏర్పాటుకు విద్యుత్ శాఖ ప్రత్యేక చర్యలను చేపట్టింది. ఇటీవల జిల్లా కలెక్టర్ ధనంజయరెడ్డి ఆదేశాల మేరకు రథసప్తమిలోగా విద్యుత పనులను పూర్తి చేయాలంటూ డీఈ చలపతిరావును ఆదేశించిన మేరకు మంగళవారం నుంచి పనులు ప్రారంభమయ్యాయి.

అయితే ఈ ప్రభావంతో ఆలయ పరిసరాల్లో సుమారుగా అన్ని విద్యుత్ స్తంభాలను తొలిగించి కొత్త స్తంభాలను ఏర్పాటు చేశారు. అలాగే కాపు వీధి సమీపంలో లైన్లలో బాగా జాయింట్లు ఉండడంతో వాటిని పూర్తిగా తీసేసి కొత్త ఎల్‌టీ లైన్లను చేర్చారు. త్వరలో అరసవల్లిలో భూగర్భ విద్యుత్ సరఫరాకు చర్యలకు ఆలోచనలున్న నేపథ్యంలో అందుకు తగిన ఏర్పాట్లను ప్రాథమికంగా గుర్తించేందుకు కూడా సిబ్బంది చర్యలు చేపట్టారు.

న్యూక్లియర్ ఎనర్జీపై అవగాహన

శ్రీకాకుళం రూరల్: శక్తితో లోకాన్ని నడిపించడమే ఐన్‌స్టీన్ ఆవిష్కరణ ఆశయమని ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త, ఉపన్యాసకులు కె.చినబాబు అన్నారు. మంగళవారం గాయత్రీ కాలేజ్ ఆఫ్ సైన్సు అండ్ మేనేజ్‌మెంట్ కళాశాలలో నిర్వహించిన 166వ ఇంట్రాఫ్యాకల్టీ కార్యక్రమంలో ఆయన న్యూక్లియర్ ఎనర్జీ అంశంపై ఉపన్యాసించారు. శక్తిని మార్చే ప్రక్రియలో విశ్వవాప్తమైన సాంకేతిక అభివృద్ధి సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పులఖండం శ్రీనువాసరావు పాల్గొన్నారు.

మత్స్యకారుల దీక్షల్లో రాళ్లపేట వాసులు



కలెక్టరేట్ వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టిన రాళ్లపేట మత్స్యకారులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: కలెక్టరేట్ వద్ద మత్స్యకారులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారం కూడా కొనసాగాయి. ఈ దీక్షల్లో ఎచ్చెర్ల మండలం రాళ్లపేట గ్రామానికి చెందిన మత్స్యకారులు పాల్గొన్నారు. అలాగే డి.మత్స్యలేశం ఎంపీటీసీ మూగి శ్రీరాములు, మూగి మహందాత, పుక్కల్ల లక్ష్మమమ్మ, పుక్కళ్ల సత్తెమ్మ, దోని నాగమ్మ, దోని లక్ష్మమమ్మ, మూగి రాములమ్మ, మూగి పోలమ్మ, దోని నీలమ్మ, పెక్కళ్ల లక్ష్మి, దోన అప్పన్నమ్మ, పుక్కళ్ల లక్ష్మి, బడి గురమ్మ, పెక్కళ్ల సత్యవతి తదితరులు పాల్గొన్నారు. డిమాండ్లు సాధించే వరకు దీక్షలు కొనసాగుతాయని వారు తెలిపారు.

జలసిరి బోరు తవ్వకాలు ప్రారంభం

గార: ఉపాధి హామీ పథకంలో రైతులకు బోరుబావులు తవ్వుకునేందుకు ఏర్పాటు చేసిన జలసిరి పథకంలో ఎట్టకేలకు ఈ ఏడాది తవ్వకాలు ప్రారంభమయ్యాయి. గత ఏడాది వరకు 5 ఎకరాలు ఉంటేనే జలసిరి పథకానికి అర్హులు కాగలరన్న నియమం నుంచి కలెక్టర్ ధనంజయరెడ్డి ప్రత్యేక ఆదేశాలతో 2 ఎకరాల భూమి కలిగిన వారికి జలసిరి అందేలా చేశారు. గత ఏడాది ఇచ్చిన ఆదేశాలు 2018 నుంచి అమలయ్యాయి. అంపోలు పంచాయతీ లింగావలసలో మంగళవారం జలసిరి పథకం పనులు ప్రారంభమయ్యాయి. అయితే రైతు బోరు ఖర్చులు భరించాలని, తరువాత నిధులు వారి ఖాతాలో జమచేస్తామని అధికారులు చెబుతున్నారు.

పనితీరు మార్చుకోండి



ముఖాముఖిలో మాట్లాడుతున్న వీసీ రామ్‌జీ



హాజరైన బోధనేతర సిబ్బంది

- ఉద్యోగులపై అసంతృప్తి వ్యక్తం చేసిన అంబేడ్కర్ యూనివర్సిటీ వీసీ
- కనీస జీతాలు చెల్లించటం లేదని వర్సిటీ ఉద్యోగులు ఆవేదన

ఎచ్చెర్ల క్యాంపస్:

కొంతమంది సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహిస్తున్నారని, పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కూన రామ్‌జీ స్పష్టం చేశారు. వర్సిటీఓ ప్రొఫెసర్ హనుమంతు లజపతిరాయ్ హయాంలో నియమితులైన 77 మంది బోధనేతర సిబ్బందితో సెమినార్ హాల్‌లో మంగళవారం ముఖాముఖి నిర్వహించారు. వీరిలో చాలా మంది పనితీరు మెరుగ్గాలేదని, భవిష్యత్తులో ఇదే తీరుగా ఉంటే నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటామ నస్పష్టం చేశారు. గత నియామకాలు ఎలా జరిగాయన్నది పక్కన పెడితే కడుపు కొట్టే పనిచేయనని, అయితే పనిలో మాత్రం నిర్లక్ష్యం సహించనని చెప్పారు. అనంతరం పలువురు సిబ్బంది మాట్లాడుతూ వర్సిటీలో కనీస వేతనాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస విద్యార్హత లేనివారికి, పోస్టు గ్రాడ్యుయేషన్ చదివిన వారికి ఆఫీస్ సబార్డినేట్ ఉద్యోగాలు ఇచ్చారని, విద్యార్హత బట్టి జీతాలు చెల్లించాలని కోరారు. కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ తమ్మినేని కామరాజు మాట్లాడుతూ అప్పట్లో 77 మందిని నియమించినా ఎవరికీ అపాయింట్‌మెంట్ ఆర్డర్ ఇవ్వలేదన్నారు. రిజర్వేషన్ రోస్టర్, విషయ పరిజ్ఞాన పరీక్షసైతం నిర్వహించలేదని, కనీస వేతన చట్టం అమలు చేయటం సాధ్యం కాదని స్పష్టంచేశారు. అనంతరం వీసీ స్పందిస్తూ నియామక సమయంలో నిబంధనలు పాటిస్తే ఇటువంటి సమస్య ఉంటేది కాదన్నారు. పూర్వపు వీసీలు, రిజిస్ట్రార్‌లు సైతం వర్సిటీ సిబ్బంది పనితీరుపై అనుకూలంగా స్పందంచలేదన్నారు. వర్సిటీలో పనికిమాలిన రాజకీయాలు జరుగుతున్నాయని, వాటిని సరిచేయాలని మంత్రులు సైతం సూచించారని గుర్తు చేశారు. కొన్ని విభాగాల్లో కొందరు పాతుకుపోయారని, వారందరికీ బదిలీలు ఉంటాయని స్పష్టం చేశారు. విశ్వేశ్వరరావు అనే వ్యక్తి రిజిస్ట్రార్ ఈఫీసులో పాతుకుపోయారని, ఆయన లేకపోతే కార్యాలయం నడవదా అంటూ ఉదహరించారు. విశ్వాసంగా, నమ్మకంగా పనిచేస్తేనే ప్రగతి సాధ్యమవుతుందని చెప్పారు. ప్రిన్సిపాల్ పెద్దకోట చిరంజీవులు, పాలక మండలి సభ్యులు తమ్మినేని కామరాజు, బిడ్డిక అడ్డయ్య పలుఅంశాలు చర్చించారు.

తప్ప తాగి విధులకు హాజరైన ఉపాధ్యాయుడు

- సస్పెన్షన్ వేటు వేసిన పీఓ శివశంకర్



మద్యం సేవించిన ఉపాధ్యాయున్ని మందలిస్తున్న పీఓ

సీతంపేట: మద్యం సేవించి విధులకు హాజరైన పూతికవలస గిరిజన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు గోపిశెట్టి శ్రీరాములదొరపై ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లోతేటి శివశంకర్ సస్పెన్షన్ వేటు వేశారు. మంగళవారం పాఠశాలను సందర్శించిన సమయంలో ఉపాధ్యాయుడు పూటుగా మద్యం సేవించి ఏమీ సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఉన్నాడు. పీఓ పలు ప్రశ్నలు వేసినా సరిగ్గా సమాధానం చెప్పలేదు. ఉపాధ్యాయుడు మద్యం సేవించాడా లేదా అనే విషయమై పరిశీలించాలని అక్కడే ఉన్న ట్రైనీ ఎస్‌ఐ రమణకు సూచించారు. మద్యం సేవించినట్టు నిర్ధారణ కావడంతో వెంటనే సస్పెండ్ చేస్తున్నట్టు పీఓ తెలిపారు. తాగి వస్తే పాఠాలు ఎలా చెబుతావంటూ ఆగ్రహించారు. పీఓతో పాటు ఎంపీడీఓ ఉరిటి రాధాకృష్ణన్, ఎంఈఓ ఎం.ఆనందరావు, పీఏఓ భవానీశంకర్ ఉన్నారు.

ఆదిత్య కళాశాలకు ఐఎస్‌టీఈ అవార్డు

టెక్కలి: ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐఎస్‌టీఈ)-2017 విద్యా సంవత్సరానికి సంబంధించి టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలకు రాష్ట్ర ఉత్తమ చాప్టర్ అవార్డు లభించినట్లు కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు మంగళవారం తెలిపారు. ఐఎస్‌టీఈ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ ప్రొఫెసర్ విజయ్ డి.వైద్య నుంచి ఉత్తర్వులు అంది నట్లు పేర్కొన్నారు. ఈ నెల 28న కేరళ లోని సైంట్స్ కళాశాలలో జరగబోయే 47వ జాతీయ ఐఎస్‌టీఈ వార్షికోత్సవంలో అవార్డు అందజేస్తారని తెలిపారు. ఉత్తమ ఐఎస్‌టీఈ అవార్డు రావడంపై కళాశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ మహిళా ఉపాధ్యాయులుగా 8 మంది ఎంపిక

శ్రీకాకుళం/లావేరు:



హైమావతి (మురపాక కేజీబీవీ ప్రత్యేకాధికారి)



సన్యాసమ్మ (శ్రీకాకుళం కేజీబీవీ పీఈటీ)



పి. ఇందిరామణి (శ్రీకాకుళం ఏవీఎన్ఎం స్కూల్ హెచ్ఎం)

రాష్ట్రస్థాయి ఉత్తమ మహిళా ఉపాధ్యాయులుగా జిల్లా నుంచి 8 మందిని ఎంపిక చేస్తూ ప్రభుత్వం సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా తొలిసారి ఉత్తమ మహిళా ఉపాధ్యాయుల ఎంపికలను ప్రభుత్వం చేపట్టింది. శ్రీకాకుళం పట్టణంలోని ఏవీఎన్ఎం నగరపాలక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.ఇందిరామణి, లావేరు కస్తూర్బా గాంధీ విద్యాలయం ప్రత్యేకాధికారి ఎస్.హైమావతి, ఇచ్ఛాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల పీడీ పి.విజయలక్ష్మి, రణస్థలం మండలం కోష్ట ఎన్ఎస్ ఉపాధ్యాయురాలు ఎస్.గౌరీశ్వరి, పోలాకి కేజీబీవీ సైన్స్ ఉపాధ్యాయిని జి.జ్యోతి, కంచిలి మండలం పురుషోత్తపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు బి.సుబ్బమ్మ, ఆర్.ఆమదాలవలస మండలం ఐఈఆర్‌టీగా పనిచేస్తున్న యు.మహేశ్వరి, శ్రీకాకుళం కేజీబీవీ పీఈటీ బి.సన్యాసమ్మలు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. వీరంతా విద్యార్థులను ఆయా రంగాల్లో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించారు. వీరిలో కొందరికి గతలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డుల తోపాటు ఇతర అంశాలకు సంబంధించి పలు పురస్కారాలు దక్కాయి. వీరంతా బుధవారం విశాఖపట్నంలో జరిగే ఓ కార్యక్రమంలో అవార్డులను అందుకుంటారు.

ఉత్తమ కేజీబీవీగా మురపాక..

జిల్లాలో మురపాక గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఉత్తమ విద్యాలయంగా పేరు సంపాదించింది. నాలుగేళ్లుగా పదోతరగతిలో శతశాతం ఫలితాలు రాగా, ఈఏడాది ఇద్దరు బాలికలు 10-10 పాయింట్లు సాధించారు. విద్యార్థుల ప్రగతి, పాఠశాల ఆవరణలో కిచెన్‌గార్డెన్ నిర్వహణ వంటివాటిని పరిగణనలోనికి తీసుకొని అవార్డుకు ఎంపిక చేసినట్లు ప్రత్యేకాధికారిణి హైమావతి తెలిపారు.

27 నుంచి విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరుతూ ఈ నెల 27 నుంచి నిరవధిక సమ్మె చేయనున్నట్లు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.గోవిందరావు ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం శ్రీకాకుళం సీఐటీయూ కార్యాలయంలో సమ్మె ప్రచార కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భగర్భాయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎన్నికల ముందు కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి తీరా అధికారం చేపట్టాక హామీలను విస్మరించడం తగదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా శ్రమదోపిడీ చేస్తోందని దుయ్యబట్టారు. తెలంగాణలో రెగ్యులర్ చేసినా ఆంధ్రాలో ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. 24వేల మంది విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ జనవరి 3న డీఈ కార్యాలయాల ముందు ధర్నాలు, 9న ఈపీడీసీఎల్ కార్యాలయాల ఎదుట ధర్నాలు, 20న కలెక్టరేట్ల వద్ద రిలే నిరాహార దీక్షలు, 24 నుంచి విజయవాడలో నిరవధిక నిరాహార దీక్షలు, 27 నుంచి నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు ఐక్యవేదిక నాయకులు పి.దేవీప్రసాద్, కె.రామకృష్ణ, ఎస్.సుదర్శనరావు, జి.వి.ఆర్ మూర్తి, ఐఎస్‌సీ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

హామీతో మురిశారు

అప్పుల్లో మునిగారు


ఉద్దానంలో సాగవుతున్న కొబ్బరి పంట

- చంద్రబాబు మాట్లకు దగాపడిన ఉద్దానం కొబ్బరి, వరి రైతులు
- జరగని రుణమాఫీ
- రుణ ఉపశమన పథకంతో కంటితుడుపు చర్యలు
- అదీ పచ్చచొక్క కొబ్బరి రైతులకే వర్తింపు
- 'పైలీన్' పరిహారం ఊసేలేదు

కవిటి: 2014 ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ఇచ్చిన బూటకపు హామీ ఉద్దానం రైతు బతుకు గుల్ల చేసింది. రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని నమ్మి ఓట్లు వేసిన ఇక్కడి వరి, కొబ్బరి రైతులు దారుణంగా దగాపడ్డారు. 2014 సాధారణ ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే సీఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వం ప్లేటు ఫిరాయించింది. కుటుంబరావు కమిటీ సిఫారసులు అంటూ కొబ్బరి పంట ఉద్యాన పంట అని కుంటిసాకులు చూపుతూ రుణమాఫీ పథకం వర్తింపజేసేందుకు నిరాకరించింది. కనీసం ఫైలీన్ తుపాను పరిహారమైనా అందించమని జిల్లా మంత్రి అచ్చెన్నాయుడు, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అశోక్‌కుమార్ నేతృత్వంలో స్థానిక రైతు ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి విన్నవించింది. అయితే రైతుల గోడును వినకుండానే సీఎం చంద్రబాబు కానే కాదని తెగేసి చెప్పి పంపేశారు. అనంతరం అనేక తర్జన భర్జనలు పడి రుణమాఫీ ఇవ్వలేదనే అపవాదు మూటగట్టుకుంటామని స్థానిక ప్రజాప్రతినిధులు సీఎం వద్దకు వెళ్లి సమస్య విన్నవించారు. దీనికి దిగివచ్చిన ప్రభుత్వం ఉద్యాన పంటలు సాగుచేస్తున్న కొబ్బరి రైతులకు రుణమాఫీ చేసేందుకు ముందుకొచ్చింది. కొబ్బరి సాగుకు రుణాలు తీసుకున్న వారికి ఒక్కొక్కరికి గరిష్టంగా రూ. 50,000 రుణ ఉపశమనాన్ని కల్పించేందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. ఈ మేరకు జిల్లాలో ఇచ్ఛాపురం నియోజకవర్గంలో కవిటి, కంచిలి, ఇచ్ఛాపురం, సోంపేట మండలాల పరిధిలో 47 పంచాయతీలలో 2305 మంది లబ్ధిదారులు రూ. 4.44 కోట్ల రుణ ఉపశమన పథకానికి అర్హులని నివేదికలు సిద్ధం చేసింది. తర్వాత ఇక్కడ సేకరించిన వివరాలు మేరకు 450 మంది మాత్రమే ఈ పథకానికి అర్హులని అధికారులు జాబితా రెడీ చేశారు. వీరిలో కూడా కొంతమందికి మాత్రమే బ్యాంకు ఖాతాల్లో తూతూమంత్రంగా నిధులు జమచేశారు. మిగతా వారికి సాంకేతిక అడ్డంకులు చూపించి రుణమాఫీ చేయలేదు. దీంతో ఇప్పటికీ 328 మందికి చిల్లిగవ్వ కూడా రుణ ఉపశమన పథకంలో లబ్ధిచేకూరలేదు. వాస్తవానికి ఉద్యాన, రెవెన్యూశాఖ గణాంకాల ప్రకారం ఈ నియోజకవర్గంలో 10,000 మందికి పైగా కొబ్బరి రైతులు ఉంటే అందులో 25 శాతం మంది కూడా రుణ ఉపశమన పథకానికి అర్హత సాధించలేకపోవడం దారుణం. కొబ్బరి సాగుకు రుణాలు తీసుకున్న రైతుల్లో కేవలం 200 నుంచి 250 మంది మాత్రమే రూ. 50,000 ప్రయోజనం పొంది ఉంటారని ఓ అంచనా. ఇందులోనూ టీడీపీ నేతలకు అనుయాయులుగా ఉన్నవారే అధిక ప్రయోజనం పొందారన్న వాదనలు జోరుగా వినిపించాయి.

ఉద్దానం వరి రైతుకూ మొండిచెయ్యి

ఉద్దానం ప్రాంతంలో కవిటి మండలంలో వరి పండించే బీల రైతులు కూడా దారుణంగా దగా పడ్డారు. వరి సాగుకు విడతలు వారీగా రైతులు తీసుకున్న రూ. 1.50 లక్షల రుణాలు వరకు రుణమాఫీకి అర్హులని ప్రభుత్వం ప్రకటించింది. అయితే దురదృష్టవశాత్తూ ఈ మండలంలో బీల ప్రాంతంలో వరి సాగుచేసే రైతులు నష్టపోయారు. ఇక్కడ వరి సాగుకు వీరు అధిక మొత్తాల్లో బ్యాంకుల్లో రుణాలు తీసుకున్నారు. రెవెన్యూ రికార్డుల్లో తికమకల పుణ్యమా అని బీల ప్రాంతంలో దాదాపు 2500 ఎకరాల్లో వరిసాగుచేసే రైతులు రుణమాఫీ పథకం పరిధిలోకి రాకపోవడం విచారకరం. ఫైలీన్ తుపాను సందర్భంలో ఈ ప్రాంతానికి వచ్చి చంద్రబాబునాయుడు ఇక్కడ రైతులకు రుణమాఫీ చేస్తేగాని అప్పుల ఊబిలోనుంచి బయటపడరని కల్లబొల్లి మాటలు చెప్పారు. తీరా ఆయన 2014 ఎన్నికల్లో సీఎం అయిన తర్వాత ఇక్కడ ప్రజలకు రుణమాఫీ చేయకపోవడం విడ్డూరం. ఫైలీన్ తుపాను నష్టాలకు సబంధించిన ఉద్యానవనశాఖలో రికార్డులు గల్లంతయ్యాయని, ఇతర కుంటుసాకులతో నష్టపరిహారం అందించకుండా రైతుల నడ్డి విరిచారు. ఇప్పటికైనా స్పందించి ఉద్దానం ప్రాంతంలోని కొబ్బరి, వరి రైతులకు రుణమాఫీ చేసి ఆదుకోవాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.

రూ. 71,000 రుణం తీరలేదు



నేను ఐదు ఎకరాల్లో కొబ్బరి సాగు చేస్తున్నాను. రాజపురం ఆంధ్రాబ్యాంక్‌లో కొబ్బరి సాగుపైనే పంట రుణం తెచ్చాను. నేను అన్ని విధాలా రుణమాఫీ పొందేందుకు అర్హుడినే. కానీ చిల్లిగవ్వ కూడా మాఫీ వర్తించలేదు. ప్రస్తుతం రూ. 71000 రుణభారం నా కుటుంబానికి గుదిబండలామారింది. ప్రభుత్వం దయతలచి నా రుణమాఫీ సాయాన్ని అందించి ఆదుకోవాలి.

– లోళ్ల జగన్నాథం, రైతు, రాజపురం


మోసగించారు



ఎన్నికల ప్రచారంలో భాగంగా షరతులు లేని రుణమాఫీ చేస్తానని చంద్రబాబునాయుడు ప్రకటించారు. గెలుపు ముంగిట ప్రమాణ స్వీకారం తర్వాత వరిసాగు చేసే రైతులకు తప్ప ఉద్యాన పంటల సాగులో ఉన్న కొబ్బరి రైతుకు రుణమాఫీ వర్తింపజేయడం కుదరదని కొత్త పల్లవి అందుకున్నారు. ఆత్మాభిమానం చంపుకోలేని ఉద్దానం కొబ్బరి రైతు చేసేది లేక అప్పుల ఊబిలో సతమతమైపోతున్నారు. ఇంతటి నయవంచన చేసిన తీరును ఉద్దానం రైతు ఎన్నటికీ మర్చిపోలేనిది.

– రజనీకుమార్ దొళాయి, వైఎస్సార్‌సీపీ నేత, కవిటి

సీఎం పర్యటన ఇలా...



శ్రీకాకుళం పాత బస్టాండ్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లాలో గురువారం పర్యటించనున్నారు. ఆయన పర్యటన వివరాలను సీఎం కార్యాలయం వెల్లడించింది. ఇచ్ఛాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆరోజు జరిగే జన్మభూమి–మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. గురువారం ఉదయం గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరి విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకొంటారు. మధ్యాహ్నం 12.40 గంటలకు విశాఖపట్నం నుంచి ఎలికాప్టర్‌లో బయలుదేరి ఇచ్ఛాపురంలోని జ్ఞాన భారతీ ఇంగ్లిషు మీడియం స్కూల్ వద్దకు మధ్యాహ్నం 1.55 గంటలకు చేరుకుంటారు. అక్కడ నుంచి 2 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానానికి రోడ్డు మార్గం ద్వారా చేరుకొని, సాయంత్రం 4.30 గంటల వరకు అక్కడ జరిగే జన్మభూమి–మాఊరు కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ కార్యక్రమం అనంతరం 4.55 గంటలకు బయల్దేరి రోడు మార్గం ద్వారా మళ్లీ జ్ఞాన భారతి ఇంగ్లీషు మీడియం పాఠశాల వద్దకు చేరుకొంటారు. అక్కడ నుంచి ఎలికాప్టర్‌లో విశాఖపట్నం చేరుకొని అక్కడ పోర్టు వసతి గృహంలో బస చేస్తారు.

గుట్టుగా దర్యాప్తు

- ఎఫ్ఎస్ఎల్‌కు ట్రేడ్ బ్రోకర్ కంప్యూటర్లు
- కేసులో పురోగతికి పోలీసులు చర్యలు


తాలాడలోని శ్రీరామ్ కార్యాలయం వద్ద స్వాధీనం చేసుకున్న కంప్యూటర్ రికార్డులు

రాజాం: సంతకవిటి మండలంలో మందరాడ గ్రామానికి చెందిన ట్రేడ్ బ్రోకర్ టంకాల శ్రీరామ్ మోసానికి గురైన బాధితులుకు న్యాయం చేసే దిశలో పోలీసులు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఓ వైపు స్తబ్దతగా ఉంటూనే మరో వైపు అసలైన కారణాలు, దోచుకున్ననగదు నిమిత్తం కేసు దర్యాప్తు జరుగుతున్నట్టు తెలుస్తుంది. ఈ మేరకు ఇప్పటివరకూ మ్యాన్యువల్ రికార్డులు, ఆధారాలను పరిగణనలోకి తీసుకున్న పోలీస్ యంత్రాంగం ఇప్పుడు కొత్త దర్యాప్తు ప్రారంభించినట్టు సమాచారం. ఈ కేసును తీసుకోవాలని విజయవాడలో సీఐడీకి కేసుకు సంబంధించిన పలు రికార్డులను పోలీసులు ఇదివరకే అందించారు. తాజాగా ఈ కేసుకు సంబంధించి తాలాడలోని ట్రేడ్ బ్రోకర్ కార్యాలయం వద్ద స్వాధీనం చేసుకున్న కంప్యూటర్లు హార్డ్ డిస్క్‌లు, సీడీలు, సీసీ కెమెరాల పుటేజ్‌లను వేరే డిపార్ట్‌మెంట్‌కు అప్పగించినట్టు విశ్వసనీయ సమాచారం.

హైదరాబాద్ ఎఫ్ఎస్ఎల్‌కు విలువైన వివరాలు

తాలాడలోని ట్రేడ్ బ్రోకర్ కార్యాలయంలోని కంప్యూటర్‌లోని వివరాలతో పాటు పలు హార్డ్ డిస్క్‌లను, సీసీ ఫుటేజ్‌లను భద్రంగా పోలీసులు హైదరాబాద్‌లోని ఎఫ్ఎస్ఎల్(ఫోరెన్సిక్ సైన్సు ల్యాబ్)కు అప్పగించినట్టు తెలిసింది. వీటిలో బ్రోకర్ శ్రీరామ్ ఎంతవరకు ట్రేడింగ్ చేశాడు. ఎంత డబ్బును కంప్యూటర్లు ఆధారంగా మార్పిడి చేశాడు, అసలు ఇక్కడ విధులు నిర్వహించిన సిబ్బంది కంప్యూటర్లు ద్వారా ఏమి చేసేవారనే అంశాలు తెలియనున్నాయి. ఇవే కాకుండా కొంత మంది బ్యాంకు ఖాతాలు నెంబర్లుకు సంబంధించిన వివరాలు కూడా ఈ ల్యాబ్‌కు పంపించారు. వీటిపై ఆరాతీసి చివరకు వీటి ఆధారంగా మొత్తం లావాదేవీలతో పాటు మోసానికి కారణమైన సందర్భాలు, ప్రస్తుతం ఉన్న ఆస్తులు వివరాలు, నగదు వివరాలు తెలియనున్నట్టు సమాచారం. బాధితులు ఇప్పటివరకూ రూ. 26 కోట్లు మేర పెట్టుబడులకు సంబంధించి ఫిర్యాదుచేయగా, కంప్యూటర్లు ద్వారా లభించిన సమాచారంతో కొత్తగా శ్రీరామ్ వద్ద ఆస్తులు, నగదు గుర్తిస్తే బాధితులకు కోర్టు ద్వారా న్యాయం చేసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. ఈ ఫోరెన్సిక్ సైన్సు ల్యాబ్ ఏ వివరాలు వెల్లడిస్తుందో వేచి చూడాలి. అయితే ఈ అంశాలపై ఇటు సంతకవిటి పోలీసులు, అటు రాజాం రూరల్ సర్కిల్ పోలీసులు ఎటువంటి సమాచారం బయటకు ఇవ్వడంలేదు. కేసును సీఐడీకి అప్పగించే పనిలో మాత్రమే ఉన్నట్లు రాజాం రూరల్ సీఐ ఎం.వీరకుమార్ తెలిపారు.

పాన్ షాపుపై ఎలుగు దాడి


ధ్వంసమైన పాన్ షాపు

వజ్రపుకొత్తూరు రూరల్: ఉద్దాన తీర ప్రాంతాలలో ఎలుగు బంటులు స్వైర విహారం చేస్తు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. మండలంలోని అక్కుపల్లి గ్రామంలోకి మంగళవారం వెకువజామున ఎలుగు బంటి ప్రవేశించి అంబటి జయలక్ష్మి కిరాణా షాపును ధ్వంసం చేసింది. నూనె, పంచదార, ఇతర వస్తువులను ధ్వంసం చేసినట్టు బాధితురాలు తెలిపింది. ఉద్దాన ప్రాంతంలో జీడి రైతులు పనులు నిమిత్తం తోటల్లోకి వెళ్తున్నారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని వారు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎలుగు బంట్లు నివారించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

6న వేంకటేశ్వరలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

ఎచ్చెర్ల క్యాంపస్: జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ఎచ్చెర్లలోని శ్రీవేంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 6న క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ మాతా గోవిందరావు చెప్పారు. చెన్నైకి చెందిన థింక్ సైన్ బీపీవో కంపెనీ ఈ ఇంటర్వ్యూలు నిర్వహిస్తుందని అన్నారు. ఇంటర్వ్యూల్లో ఇంజినీరింగ్, డిగ్రీ, పార్మశీ 2014, 15, 16, 17 ఏడాదిల్లో పూర్తిచేసిన వారు, చివరి ఏడాది చదువుతున్నవారు హాజరుకావచ్చునని అన్నారు. కంపెనీ నిబంధనలకు లోబడి ఇంటర్వ్యూలు ఉంటాయని చెప్పారు. రాత పరీక్ష, బృంద చర్చలు, టెక్నికల్, హెచ్ ఆర్ రౌండ్‌ల్లో ఇంటర్వ్యూలు ఉంటాయని వివరించారు. పూర్తి సమాచారం కోసం ఫోన్: 7901467802 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

ప్రజా సంకల్ప యాత్ర

Praja Sankalpa Yaatra

అన్నను చూడాలని..



ఆయిల్ ట్యాంకర్‌పైకి ఎక్కిన అభిమానులు

అభిమాన రథం



బస్సుపై నుంచి అభివాదం చేస్తూ..

కొండంత సంతోషం



వాల్మీకిపురం సమీపంలో...

గూడు కట్టిన ఆప్యాయత



జననేతను చూసేందుకు భవనంపైకి చేరుకున్న ప్రజలు



వెల్లివిరిసిన ఆనందం..



అవ్వకు ఓదార్పు..



భరోసానిస్తూ..

బ్రహ్మరథం.. వాల్మీకిపురంలో రాష్ట్ర ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలుకుతున్న ప్రజలు, అభిమానులు



అలుపెరు... అడుగ...

ఉద్యోగ భద్రత లేని ఉపాధ్యాయులు
వేతన అగచాట్లతో సంఘమిత్రలు
గిట్టుబాటు ధరలేని రైతులు
హంద్రీ–నీవా కోసం ఎదురు చూస్తున్న జనాలు
జననేతను కదిలించిన పడమట అంశాలు

అలుపెరుగని యాత్రలో..
50 రోజుల ప్రయాణంలో..
700 కిలోమీటర్లు దాటిన తరుణంలో..
జనం అడుగడుగునా నీరాజనాలు పలికారు.
ప్రజాసంకల్ప యాత్రికుడు జగన్‌మోహన్‌రెడ్డికి
మంగళవారం బ్రహ్మరథం పట్టారు.



పూలవాండ్లపల్లె శివారులో వినతులు అందుకుంటూ..



అన్నయ్యతో ఆత్మీయ సెల్ఫీ

సమస్య...

ఉద్యోగ భద్రత కల్పించాలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలల్లో (ఏపీఆర్ఎస్) కాంట్రాక్టు రిసోర్స్ టీచర్స్ (సీఆర్‌టీ)గా పనిచేస్తున్న ఉపాధ్యాయుల్ని క్రమబద్ధీకరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వాల్మీకిపురానికి చెందిన అరుణకుమారి, సోఫియాబేగం తదితరులు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మంగళవారం ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా వాల్మీకిపురం వద్ద వారు ఆయనను కలిసి సమస్యలు ఏకరువు పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఆర్‌టీలకు బేసిక్ వేతనాలు ఫిక్స్ చేసిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డిదేనన్నారు. రాష్ట్రంలో ఉన్న 76 గురుకుల పాఠశాలల్లో 236 మంది సిబ్బంది 2001 నుంచి సీఆర్‌టీలుగా పనిచేస్తున్నారని, తమను రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం చొరవ చూపడం లేదని వాపోయారు.– చిత్తూరు అర్బన్



జననేతను చూడాలని..

వాల్మీకిపురంలో సురేష్‌కు చిన్న హోటలే జీవనాధారం. రెండు నెలల క్రితం మధుమేహ వ్యాధి ఎక్కువ కావడంతో చికిత్స కోసం కుటుంబ సభ్యులు అతన్ని బెంగళూరులోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో అతని కుడికాలును వైద్యులు తొలగించారు. అక్కడే చికిత్స పొందుతున్న సురేష్‌కు మంగళవారం తమ ఊర్లోకి జననేత వస్తున్నారని తెలిసింది. ఒక్కసారైనా తమ అభిమాన నాయకుడు జగన్ మోహన్‌రెడ్డిని చూడాలని నిశ్చయించుకున్నాడు. కుటుంబ సభ్యులపై ఒత్తిడి పెంచి సోమవారమే ఇంటికి చేరుకున్నాడు. జగనన్నను కలిసి తన ముచ్చట తీర్చుకున్నాడు. ఇది తన జీవితంలో చిరకాలం గుర్తుండిపోతుందని సంతోషం వ్యక్తం చేశాడు.



దేశయ్య ...

"నేను పుట్టు గుడ్డివాడిని. జ...
కునేందుకు ఎక్కడి నుంచో జగనన్న...
తెలుసుకున్నా. ఆయన్ను ఎట్టా చూ...
సామి గొంతు వింటే సాలనుకున్నా...
నాడు. నాతో మాట్లాడినాడు. నా బ...
ఇంతకన్నా ఏం కావాలి సామీ.." అ...
చెందిన దేశయ్య తన సంతోషాన్ని ...
తన పిన్ని ఈశ్వరమ్మతో కలిసి రోడ్...
నేత కోసం ఎదురు చూస్తున్నాడు.. ...
హన్ రెడ్డి తన దగ్గరకు వచ్చి హత్తు...
ఆనందానికి లోనయ్యారు.



దంపప్పును స్వీకరిస్తూ..



ఊరికి పండగొచ్చింది.. వాల్మీకిపురంలో స్వాగత తోరణాలు



ధైర్యాన్నిస్తూ..



గని
లు

లు తెలుసుకుంటున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

అన్నదాత నవ్వాలి..

కాశీరావు పేటలో జననేత వెంట నడుస్తున్న రైతన్న

ఆనంద హేల



వాల్మీకిపురం సమీపంలో అభిమానుల సందడి

మమతానురాగం



జగనన్నను కలిసిన అక్కాచెల్లెమ్మలు



ఆత్మీయ స్పర్శ.. జననేతతో కరచాలనం చేస్తూ..



అన్నొస్తున్నాడని.. వాల్మీకిపురంలో స్వాగతం పలికేందుకు నిరీక్షణ

కష్టాలు తెలుసుకుంటూ..



వాల్మీకిపురంలో సమస్యలు విన్నవిస్తున్న సోదరి

తీపి జ్ఞాపకం



జననేతతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

అక్షర స్వాగతం



అన్నయ్యకు పూల స్వాగతం

ఆత్మీయ పలకరింపు



కాశీరావుపేటలో అక్కాచెల్లెమ్మలను పలుకరిస్తూ..

హద్దులు దాటిన అభిమానం



జననేతతో కర్ణాటక రాష్ట్ర బస్సు కండక్టర్

సంతోషం!

నాల బాధల్ని తెలుసు వస్తా ఉండాడని డలేను. కనీసం ఆ . కానీ అన్న నన్ను తాకి గోగులు అడిగినాడు. అంటూ వాల్మీకిపురానికి వ్యక్తంచేశారు. ఆయన పక్కన నిలబడి జన



ప్రజాసంకల్పయాత్రలో భాగంగా అటువైపు వెళుతున్న జగన్‌మో కుని యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడంతో ఆయన పట్టరాని

పరిహారం ఇవ్వలేదన్నా



‘‘అన్నా.. మాకుండేదే 30 గుంటలు. పొలాల్లో రోడ్డు వేయాలి.. భూములు తీసుకుంటామని అధికారులు నోటీసులిచ్చారన్నా. భూమికి ఎంత పరిహారం ఇస్తారు.. ఎప్పుడిస్తారు..? అని కూడా చెప్పలేదు..’’ అంటూ మదనపల్లె రూరల్ మండలంలోని అండవారి పల్లెకు చెందిన సుజాత తదితరులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. పూలవాండ్లపల్లె సమీపంలో వారు జననేతను కలిశారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పంట పొలాలు తీసుకుంటున్నారని, దీనికి ప్రత్యామ్నాయంగా తమకు మరెక్కడైనా భూములతో పాటు పరిహారం కూడా ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.

ఊరి చివరనే పూరిపాకలు



‘సామీ మాది ఊరి బయట ఉన్న ఎస్సీ కాలనీ. పదిహేనేళ్లకు పైగా ఇక్కడే ఉన్నాం. రోడ్లు లేవు. నీళ్లు రావు. చాలా మందికి సొంతిళ్లు కూడా లేవు’ అంటూ మదనపల్లె రూరల్‌కు చెందిన సుగుణ ఇతర మహిళలు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించుకున్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా తమ ఊరి చివర వేచి ఉన్న మహిళల్ని జగన్‌మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. కొంత దూరం ఆయనతో కలసి నడిచిన మహిళలు గ్రామంలోని సమస్యల్ని వివరించారు. ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించాలన్నారు.

ఉరికొయ్యపై ఉద్దానం

ఉద్దానం ఉరికొయ్యపై ఉంది. నుదుటిపై రాసిన మరణ శాసనాన్ని చెరిపే దారి కనిపించక రోదిస్తోంది. ఏళ్ల తరబడి వినిపిస్తున్న మృత్యు రోదనలు ఎప్పుడు ఆగుతాయా అని ఆశగా ఎదురు చూస్తోంది. ఒక్కొక్కరుగా ఉద్దానం బిడ్డలు కాటికి పయనమై వెళ్లిపోతూ ఉంటే చూడలేక తల్లడిల్లుతోంది. జిల్లాలో ఉద్దానం ప్రాంతంగా పిలిచే కవిటి, కంచిలి, సోంపేట, పలాస, మందస, వజ్రపుకొత్తూరు మండలాల్లో దశాబ్దకాలంలో 15వేల మంది కిడ్నీవ్యాధి బారిన పడి కన్నుమూశారు. ఇంకొందరు కాటికి కాళ్లు చాపుకుని ఉన్నారు. అధికార పార్టీ నాయకులు ఇచ్చిన హామీలు వీరి బతుకులను మార్చడం లేదు. ప్రచార ఆర్భాటం కోసం రెండు రోజులు హడావుడి చేస్తున్నారని, కానీ ఇక్కడ ఒక్క బతుకు కూడా కాపాడలేదని స్థానికులంటున్నారు. - ఇచ్ఛాపురం రూరల్, సోంపేట, కంచిలి

నానాటికీ పెరుగుతున్న మూత్రపిండాల వ్యాధిగ్రస్తులు

- ఆగని మరణాలు
- కానరాని పరిష్కార మార్గాలు



తిప్పనపుట్టుగలో కిడ్నీ వ్యాధిగ్రస్తులు

ఎన్నో సర్వేలు..

మొదటిసారిగా ఉద్దానానికి 2007 డిసెంబర్‌లో ఢిల్లీ నుంచి కిడ్నీ వైద్య నిపుణులు వచ్చారు. తర్వాత 2008 మే నెలలో నిపుణలు నిమ్స్ వైద్యులు డాక్టర్ టి.గంగాధర్, డాక్టర్ శేషాద్రిలు కూడా సర్వే చేసి కొన్ని వ్యాధి కారణాలను చెప్పి వెళ్లిపోయారు. అనంతరం పత్రికల్లో కథనాలు చూసిన ప్రభుత్వం అమెరికన్ స్టోనీ బ్రూవ్ విశ్వవిద్యాలయం, ఇండియన్ మెడికల్ కౌన్సిల్ వంటి సంస్థలతో సర్వే చేయించింది. ఈ బృందం పలు గ్రామాల్లో పర్యటించి 98 నివేదికలు తయారు చేసింది. రక్త పరీక్ష నుంచి ఆహార అలవాట్ల వరకు అన్నింటినీ తెలుసుకున్నారు. అయితే ఒక్కో బృం దం ఒక్కో విధంగా వ్యాధి కారణాలను చెబుతుండడంతో పరిష్కార మార్గం కనిపించలేదు. 2009 సెప్టెంబర్‌లో అమెరికా హార్వర్డ్ విశ్వవిద్యాలయం జరిపిన సర్వేలో ఓ చేదు నిజాన్ని వెల్లడించింది. ఉద్దానం తాగునీటిలో సిలికాన్ ధాతువులు అధికంగా ఉన్నాయంటూ, దానివల్లనే వ్యాధి ప్రబలుతున్నట్లు విశ్లేషించింది. ఈ ఏడాది రెండు దఫాలుగా విశాఖ కేజీహెచ్ వైద్య బృందాలు వైద్య నిపుణలు మహమ్మద్ అస్లాం ఆధ్వర్యంలో కవిటి మండలం బొరివంక ఆస్పత్రి పరిధిలో రోగుల పరిస్థితిని పరిశీలించి వెళ్లారు. జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ పర్యటన కూడా ఫలితమివ్వలేదు. ఇటీవల వైద్యబృందాలు నిర్వహించిన వైద్య పరీక్షల్లో 96,356 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, వీరిలో సుమారు 15వేల మంది వరకు మూత్రపిండాల వ్యాధి బారిన పడినవారు ఉన్నట్లు గుర్తించారు. వీరిలో 9వేల మందికి వ్యాధి తీవ్రత ఉన్నట్లు కనుగొన్నారు. కేవలం కవిటి మండలంలో 45 శాతం వరకు కిడ్నీ బాధితులు ఉన్నట్లు వైద్య పరీక్షల్లో తేలింది.

2004లో మొదటిసారి..

పులక వ్యాధి, రెండు బుగ్గలు, కాళ్ల వాపు వ్యాధి అనే సమస్య ఉద్దానం ప్రాంత వాసులను ఎప్పటి నుంచో వేధిస్తోంది. అయితే ఇదే కిడ్నీ వ్యాధి అని 2004లో మొదటిసారి వీరికి తెలిసింది. అప్పటి ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా నేతృత్వంలో నిర్వహించిన వైద్య శిబిరంలో డాక్టర్ రవిరాజా ఈ విషయాన్ని వివరించారు. అప్పుడు మొదలుపెట్టిన హామీల పరంపర నేటికీ కొనసాగుతోంది. కానీ పనులు, ఫలితాలు మాత్రం కనిపించడం లేదు. అప్పట్లో కిడ్నీవ్యాధిగ్రస్తులుగా గుర్తించిన వారిలో 99 శాతం మంది చనిపోవడం నాయకులు పెట్టిన శ్రద్ధకు నిదర్శనం.



'శుద్ధ' అబద్ధమేనా?

వ్యాధి ప్రభావం ఉన్న జిల్లాలోని టెక్కలి డివిజన్ పరిధిలోని ఏడు మండలాల్లో మండలానికో ఆర్‌ఓ ప్లాంటు ఏర్పాటు చేసి, శుద్ధి చేసిన నీరందించడానికి నిర్ణయించారు. సోంపేట పట్టణ పరిధి బిరుసువాడ వద్ద మదర్ ప్లాంటును మరో 16 ప్రభావిత ప్రాంతాల్లో ట్యాంక్‌లు ఏర్పాటు చేశారు. ఇక కంచిలి మండలంలోని ఒరియా నారాయణపురం గ్రామం వద్ద మదర్‌ప్లాంట్లు ఏర్పాటు పూర్తిచేసి కవిటిలో చింతామణి అమ్మ వారి ఆలయం వద్ద మదర్‌ప్లాంటు నిర్మాణంలో ఉండగా 38 గ్రామాల్లో ట్యాంక్‌ల ఏర్పాటు జరుగుతోంది. ఇచ్ఛాపురం మండలం ఈదుపురం గ్రామంలో ఏర్పాటు చేయదలచిన మదర్‌ప్లాంటు ఇంకా నిర్మించలేదు. అయితే సోంపేట, కంచిలి మండలాల్లో పూర్తయిన మదర్‌ప్లాంట్లు వినియోగంలోకి తీసుకురాలేదు. దీంతో ప్రైవేటు ఆర్‌ఓ ప్లాంట్ల వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు.

ప్రధాన డిమాండ్లు ఇవే..

- ప్రతి గ్రామంలో నెలకో మారు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించాలి.
- కవిటి, కంచిలి, సోంపేట, ఇచ్ఛాపురం, సోంపేట, పలాస, మందస, వజ్రపు కొత్తూరు మండలాల్లో గల ఆస్పత్రుల్లో కిడ్నీ రోగుల వైద్యానికి ప్రత్యేక వైద్యుడిని నియమించాలి.
- ఐదు పాయింట్లు దాటిన రోగులకు రూ.5000, డయాలసిస్ చేయించుకుంటున్న రోగులకు పది వేల రూపాయలు పింఛన్ సౌకర్యం అందివ్వాలి.
- వైద్యం చేయించుకుంటన్న రోగులకు, వారితో పాటు సంరక్షకులుగా ప్రయాణించే వ్యక్తులకు ఉచిత బస్ పాస్‌లు అందివ్వాలి.
- ప్రతి గ్రామంలో ఉన్న రోగులకు ఉచితంగా శుద్ధజలాన్ని అందివ్వాలి.
- ఇంటి యజమాని వ్యాధితో మృతి చెందితే 5 లక్షల రూపాయలు బీమా సౌకర్యం కల్పించాలి.

ఏవీ వసతులు?


సోంపేట ఆస్పత్రిలో సదుపాయాలు లేక నేలమీద విశ్రాంతి తీసుకుంటున్న దృశ్యం

కిడ్నీవ్యాధిగ్రస్తుల కోసం ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రంలో వసతులు కని పించడం లేదు. సోంపేటలో రోజుకు 25 మందికి మాత్రమే డయాలసిస్ చేయడానికి వీలవుతోంది. ఇక్కడి నుంచి విశాఖ వెళ్తున్న వారి సంఖ్య మాత్రం వందకుపైగా ఉంది. వీరికి స్థానికంగా చికిత్స చేయించడానికి అవకాశం కల్పించాలని కోరుతున్నా ఎవరూ స్పందించడం లేదు. దీనికి తోడు ఇక్కడ నెఫ్రాలజిస్టు లేకపోవడంతో ఏ మందులు వాడాలో తెలీక చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. డయాలసిస్ కేంద్రంలో ఉండాల్సిన బ్లడ్‌బ్యాంక్‌పై కూడా నిర్లక్ష్యం కనిపిస్తోంది. రోగులకు సహాయకులుగా వచ్చే వారికి కూడా కనీస సదుపాయాలు కల్పించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

పింఛన్ రావడం లేదు..



డయాలసిస్ చేయించుకుంటున్న వారికి ఇస్తున్న పింఛన్ నాకు రావడం లేదు. నా తల్లి, తమ్ముడు, చిన్నాన్నలు గడచిన నాలుగేళ్లలో వరుసగా మృతి చెందారు. నేను విశాఖలోని ఎన్‌ఆర్‌ఐ ఆస్పత్రిలో డయాలసిస్ చేయించుకుంటున్నాను. ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేయించుకుంటుండడంతో ప్రభుత్వం పింఛన్ ఇవ్వడం లేదు. సోంపేటలో నా బ్లడ్‌గ్రూప్ డయాలసిస్‌కు అవకాశం దొరక్కపోవడంతో అప్పలు చేసి విశాఖ వెళ్తున్నాను. - గుజ్జు మోహనరావురెడ్డి, డయాలసిస్ చేయించుకుంటున్న రోగి

మందులు కొనలేకున్నాం..



కేవలం డయాలసిస్ చేయించుకుంటున్న వారికి మాత్రమే పింఛన్ ఇవ్వడం భావ్యం కాదు. నెలకోమారు విశాఖ వెళ్తే రూ.12వేలు ఖర్చవుతాయి. ఇది మాలాంటి వారికి తలకుమించిన భారం. మందులు కొనలేని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. - డొంబురు బిసాయి, కిడ్నీ వ్యాధి గ్రస్తుడు.

'ఎన్‌ఎంసీ ఏర్పాటు ప్రతిపాదన తగదు'

శ్రీకాకుళం పాతబస్టాండ్ : భారత వైద్య మండలి(ఎంసీఐ)ను రద్దు చేసి ఆ స్థానంలో కొత్తగా నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్‌ఎంసీ) ఏర్పాటు చేయాలే ప్రభుత్వ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని ఐఎంఏ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) డిమాండ్ చేసింది. మంగళవారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌లో సభ్యులైన డాక్టర్లంతా జిల్లాలో వారి వైద్యశాలల్లో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓపీ రోగుల సేవలు నిలిపివేశారు (అత్యవసర కేసులు మినహాయింపుతో). ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయుర్వేద, హోమియో వైద్యులంతా ఒక సంవత్సరం సాధారణ శిక్షణ పొంది అల్లోపతి వైద్యం(ఇంగీషు వైద్యం) చేసేందుకు అనుమతిస్తారని ఇది నిబంధనలకు విరుద్ధమని అన్నారు. ఎంబీబీఎస్ ఉత్తీర్ణత సాధిస్తేనే ప్రాక్టీసు చేసుకునేందుకు అనుమతిస్తారని వారు తెలిపారు. వీరికి ఏపీ మెడికల్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ సంఘీభావం తెలిపింది.

సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురంలో ఈ నెల 4న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించనున్నందున మంత్రి అచ్చెన్నాయుడు, కలెక్టర్ కె.ధనంజయరెడ్డిలు స్థానిక జ్ఞానభారతి ఇంగ్లీషు మీడియం పాఠశాల ప్రాంగణం, అనంతరం జూనియర్ కళాశాల క్రీడా మైదానాన్ని మంగళవారం పరిశీలించారు. మైదానం వద్ద స్టాల్స్‌ను, టాయిలెట్స్ ఏర్పాటుచేయాలన్నారు. భద్రతా చర్యలు పక్కాగా ఉండాలని ఆదేశించారు.

స్టీల్ క్యూలైన్ల కోసం రూ. లక్ష విరాళం

అరసవల్లి: అరసవల్లి శ్రీసూర్యనారాయణ స్వామి వారి ఆలయంలో స్టీల్ క్యూలైన్ల ఏర్పాటుకు స్థానిక వైఎస్సార్‌సీపీ నేత, వ్యాపార వేత్త మండవల్లి రవి రూ.లక్ష వి రాళంగా అందజేశారు. మంగళవారం ఆయన కుటుంబసమేతంగా స్వామిని దర్శించుకుని అనంతరం అనివెట్టి మండపంలో ఆలయ ఈఓ వి.శ్యామలాదేవికి ఈ విరాళ చెక్కును అందించారు. కార్యక్రమంలో రవి తల్లి మంగతాయారు, భార్య మీనా, కుమార్తె మౌక్తిక, వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు అంధవరపు సూరిబాబు, ఆలయ ప్రధాన అర్చకుడు ఇప్పిలి శంకరశర్మ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ దాతల వల్లనే ఆలయాలు అభివృద్ధి చెందుతున్నాయని, అలాంటి దాతలకు ఆయా ఆలయాల్లో తగిన గౌరవాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని ఈఓ శ్యామలాదేవిని కోరారు. అలాగే మండవల్లి రవి పూర్వీకులు శ్రీకాకుళం మున్సిపల్ చైర్మన్లుగా పనిచేశారని, అప్పటి నుంచి ఆలయాల అభివృద్ధికి, అలాగే పట్టణంలోని పేదలకు ఆ కుటుంబం నుంచి ఏదో ఒక సహకారం ఎప్పటికప్పుడు అందిస్తూనే ఉందంటూ అభినందించారు.


ఈఓకు రూ.లక్ష విరాళాన్ని అందజేస్తున్న రవి తదితరులు

వైఎస్‌బీసీ ఒప్పందంతో వర్సిటీ ప్రగతి

- అంబేడ్కర్ యూనివర్సిటీ వీసీ రామ్‌జీ

ఎచ్చెర్ల క్యాంపస్: యూనస్ సోషల్ బిజినెస్ సెంటర్(వైస్‌బీసీ)తో ఒప్పందం ద్వారా వర్సిటీ ప్రగతి సాధ్యమవుతుందని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కూన రామ్‌జీ అన్నారు. వర్సిటీ పరిపాలన కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ బంగ్లాదేశ్ రాజధాని ఢాకాకు చెందిన యూనస్ సోషల్ బిజినెస్ సెంటర్ ప్రపంచంలో 44 వర్సిటీలతో కలిసి పనిచేస్తోందని చెప్పారు. భారత్‌లో ఇప్పటికే బొంబై విశ్వవిద్యాలయంతో ఒప్పందం కుదుర్చుకుందని, అంబేడ్కర్ వర్సిటీ రెండోదని వివరించారు. శ్రీకాకుళం పూర్తిస్థాయి గ్రామీణ ప్రాంతం కావడంతో సెంటర్ ఒప్పందం కుదుర్చుకుందని చెప్పారు. ఈ సంస్థ అధ్యక్షుడు మహ్మద్ యూనస్ ఆశయం గ్రామీణ ప్రాంతాల ప్రగతిగా విశ్లేషించారు. శ్రీకాకుళంలో ఖద్దరు, జూట్ వస్తువుల తయారీ పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి పెట్టే అంశం కీలకమని చెప్పారు. చేనేత సంఘాలకు సైతం యూనెస్ సెంటర్ గ్రామీణ బ్యాంకుల ద్వారా రుణాలు అందజేస్తుందని తెలిపారు. ఇందులో వర్సిటీ విద్యార్థులు, సిబ్బంది కీలకంగా వ్యవహరిస్తారని చెప్పారు. యూనస్ సెంటర్‌తో సుదీర్ఘంగా చర్చించి కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తామని వీసీ వివరించారు.

మొదటిరోజే ముచ్చెమటలు!

- లుంబూరు జన్మభూమిలో టీడీపీ వర్గాల కొట్లాట
- ఎక్కడికక్కడ నిలదీతలు



పాలకొండ: లుంబూరులో పోలీసు పహారా మధ్య గ్రామసభ

పాలకొండ/పాలకొండరూరల్: జన్మభూమి కార్యక్రమం మొదటి రోజే అధికారులకు ముచ్చెమటలు పట్టాయి. ప్రజల నిరసనలు, ఆందోళనల మధ్య పోలీసుల పహారాలో సభలు జరిగాయి. మంగళవారం పాలకొండ మండలంలోని వెలగవాడ, సింగన్నవలస, లుంబూరు, ఓని గ్రామాల్లోనూ నగర పంచాయతీలోని 1,2,3, వార్డులలోనూ సభలు నిర్వహించారు. నగరపంచాయతీలో కొంతవరకూ సభలు సాఫీగా సాగినా గ్రామాల్లో పోలీసుల పహారాలో చేపట్టాల్సి వచ్చింది. లుంబూరు గ్రామసభలో యువకులు, మహిళలు పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు. అధికారులను నిలదీశారు. గ్రామంలో 60 మందికి పింఛన్లు తొలగించడంపై మహిళలు నిలదీశారు. దరఖాస్తులు ఇస్తే పరిశీలిస్తామని ఆర్డీఓ రెడ్డి గున్నయ్య తెలపడంతో గత నాలుగు విడతల్లో ఇచ్చిన దరఖాస్తులు ఇస్తే ఏమిచేశారని ప్రశ్నించారు. వాటిని చెత్తబుట్టలో పడేసి మళ్లీ దరఖాస్తులు అడుగుతారా అని మండిపడ్డారు. జెడ్పీటీసీ సభ్యులు సామంతుల దామోదరరావు వారించేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. తమ సమస్యలను పరిష్కరించాలని పట్టుబట్టారు. పరిస్థితి గందరగోళంగా మారడంతో అధికారులు అక్కడి నుంచి జారుకున్నారు.

ఇరువర్గాల కొట్లాట...

అధికారులు ఎటూ తేల్చక లుంబూరు జన్మభూమి సభ నుంచి వెళ్లిపోవడంతో టీడీపీలోని రెండు వర్గాలు వాదులాడుకున్నాయి. ఇదే సమయంలో ఉపసర్పంచ్ వావిలపల్లి రమణ, మాజీ సర్పంచ్ రౌతు సోంబాబు వర్గాలు కర్రలతో కొట్టుకున్నారు. పోలీసులు రంగప్రవేశం చేసి గొడవను సద్దుమణిగించారు.గాయపడిన వారిని ఏస్ఐ ఆస్పత్రికి తరలించి ఇరువర్గాల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.

మూడు పంచాయతీల్లో
జన్మభూమి బహిష్కరణ


సీతంపేట: గ్రామసభలో ఖాళీగా ఉన్న కుర్చీలు

సీతంపేట: బోయి, వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చినందుకు నిరసనగా సీతంపేట మన్యంలో మూడు పంచాయతీల్లో మొదటి రోజు మంగళవారం జన్మభూమి–మా ఊరు గ్రామసభలను గిరిజనులు బహిష్కరించారు. పూతికవలసలో జరిగిన గ్రామసభను గిరిజన సంఘం నాయకులు పత్తికకుమార్ తోపాటు సర్పంచ్ తదితరులు అడ్డుకున్నారు. ఎంపీడీఓ ఉరిటి రాధాకృష్ణన్ నేతృత్వంలో సిబ్బంది గ్రామసభ నిర్వహించతలపెట్టినప్పటికీ అధికారులు తప్ప గిరిజనులు ఎవ్వరూ హాజరు కాలేదు. దీంతో రెండు గంటల పాటు అక్కడ అధికారులు వేచి ఉన్నారు. 11 గంటల సమయంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లోతేటి శివశంకర్ గ్రామ సభకు హాజరయ్యారు. కొద్ది మంది గిరిజనులు అక్కడ ఉండగా వారికి మరుగుదొడ్లు నిర్మించుకోవాలని తెలిపారు. కాగా తహసీల్దార్ ఆధ్వర్యంలో టిటుకుపాయి, పొల్ల గ్రామాల్లో జరిగిన గ్రామసభలను కూడా గిరిజనులు బహిష్కరించారు. సర్పంచ్ ఆనందరావు, పొల్ల ఎంపీటీసీ బి.లక్ష్మి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు బిడ్డిక ఆదినారాయణ తదితరులు ఆధ్వర్యంలో గ్రామసభను బహిష్కరించారు. బోయి,వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని, అలాగే వివిధ పథకాలు అందక గిరిజనులు అవస్థలు పడుతున్నారన్నారు. సమస్యలు పరిష్కారం కాని జన్మభూమి మాకెందుకని గిరిజనులు నిలదీశారు.

పేదోళ్లను పస్తులుంచమన్నాడా మీ చంద్రబాబు

పనసనందివాడలో అధికారులను ప్రశ్నించిన ఓ మహిళ

వీరఘట్టం: 'ఫీల్డ్ అసిస్టెంట్‌ను తప్పుడు కారణాలు చూపించి తొలగించారు. ఆ తర్వాత ఇంత వరకు ఫీల్డ్ అసిస్టెంట్ లేక గ్రామంలో ఉపాధి పనులు గుర్తింపక పోవడంతో ఊరంతా వలసలు పోతున్నారు. పేదోళ్ల పస్తులుంచమని మీ చంద్రబాబు పంపించాడా..' అంటూ పనసనందివాడకు చెందిన ఓ మహిళ అధికారులపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తింది. ఏడాది కాలంగా ఉపాధి లేక గ్రామంలో చాలా కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని వాపోయిందిరు. పని కల్పించాలని ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని తహసీల్దార్ ఎం.వి.రమణను ప్రశ్నించింది. మంగళవారం పనసనందివాడలో జరిగిన జన్మభూమి–మా ఊరు కార్యక్రమంలో ఈమేరకు అధికారులను నిలదీసింది.


వీరఘట్టం మండలం పనసనందివాడలో అధికారులను ప్రశ్నిస్తున్న మహిళ

జీరో వడ్డీ ఏదీ?


వంగర: ఏపీఎంను ప్రశ్నిస్తున్న పైడిపునాయుడు

వంగర: మహిళా సంఘాలకు ఇచ్చే రుణాల్లో జీరో వడ్డీ ఎక్కడ ఉందని జన్మభూమి కమిటీ సభ్యుడు, టీడీపీ నాయకుడు పైడిపునాయుడు ఏపీఎం రజనీని ప్రశ్నించారు. మంగళవారం వంగర మండలం వీవీఆర్‌పేటలో జరిగిన జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ మహిళా సంఘాలందరికీ జీరో వడ్డీకే రుణాలు అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని మండిపడ్డారు.

'జన్మభూమి'తో ఒరిగిందేమిటి?


వెంకటరమణను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే జోగులు

సంతకవిటి: జన్మభూమి–మా ఊరు వంటి కార్యక్రమాలతో ఒరిగిందేమీ లేదని రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. మంగళవారం అక్కరాపల్లి గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్త కోడి వెంకటరమణను పరామర్శించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎక్కడ చూసినా ప్రజా వ్యతిరేకత కనిపిస్తోందని చెప్పారు. గతంలో ఇచ్చిన దరఖాస్తులను పట్టించుకోకుండా కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేస్తామంటూ మభ్యపెడుతున్నారని దుయ్యబట్టారు. ఆయనతో పాటు పార్టీ రాష్ట్ర యువజన కార్యవర్గ సభ్యులు సిరిపురపు జగన్మోహనరావు, నాయకులు ధవళ నర్సింహమూర్తి, మండల కన్వీనర్ గురుగుబెల్లి స్వామినాయుడు, కనకల సన్యాశినాయుడు, గురుగుబెల్లి గవరయ్య, వావిలపల్లి రమణారావు, రాగోలు రమేష్‌నాయుడు, సర్పంచ్ మెయ్యి మోహనరావు, డోల తిరుపతి, సర్పంచ్ ఎన్ని శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ సురేష్‌కుమార్, గురువు సింహాచలం ధన్నాన భవానీ, హరి పాల్గొన్నారు.

ఏం ఉద్ధరించారని మళ్లీ మా ఊరొస్తున్నారు

- జన్మభూమిని బహిష్కరించాలని ఎమ్మెల్యే కళావతి పిలుపు



వీరఘట్టం: జన్మభూమి–మాఊరు గ్రామసభల ద్వారా ప్రభుత్వ ప్రచారం, ప్రజాధనం వృథా తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని పాలకొండ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. మంగళవారం స్వగ్రామం వండువలో విలేకర్లతో మాట్లాడారు. గత నాలుగు విడతల్లో చేపట్టిన జన్మభూమి గ్రామ సభల్లో ఇచ్చిన హామీలు నేటికి ఒక్కటీ అమలు చేయనందున బుధవారం వండువలో జరగనున్న జన్మభూమి– మా ఊరు గ్రామసభను బహిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల అమలులో జన్మభూమి కమిటీలు పక్షపాత ధోరణిలో పచ్చ చొక్కాలకే కట్టబెడుతున్నారని మండిపడ్డారు. అర్హులైన వారికి పథకాలు అందజేయడంలో అధికార యంత్రాంగం విఫలమైందన్నారు. డ్వాక్రా మహిళలకు మాయమాటలు చెప్పి రుణమాఫీ విషయంలో మోసగించారని దుయ్యబట్టారు. ఉపాధి లేక చాలామంది ఇబ్బందులు పడుతున్నారని, 50 కుటుంబాలకు చెందిన 200 మందికి జాబు కార్డులు చేయిస్తానని దరఖాస్తులు తీసుకున్న ఫీల్డ్‌అసిస్టెంట్ జాబ్‌కార్డులు రాకుండా అడ్డుపడుతున్నాడని మండిపడ్డారు. ఫీల్డ్ అసిస్టెంట్‌తో పాటు టెక్నికల్ అసిస్టెంట్, ఏపీఓలపైనా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వండువ పంచాయతీ పరిధిలో ఉన్న పాపంపేట, శంగరాయపురం, వండువ గ్రామాల్లో అర్హులైన 100 మంది వితంతువులు, వృద్ధులు, దివ్యాంగులకు ఫించన్లు ఇవ్వనపుడు గ్రామసభలు ఎందుకు నిర్వహించడమని మండిపడ్డారు.

'బాబు మోసాలు ఇక సాగవు'


మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి శాంతి

ఎల్.ఎన్.పేట: ముఖ్యమంత్రిగా చంద్రబాబు చేస్తున్న మోసాలు ఇక సాగవని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి శాంతి అన్నారు. ఎల్.ఎన్.పేటలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. జన్మభూమి–మాఊరు కార్యక్రమం ప్రారంభం రోజే అనేక చోట్ల నిలదీతలు, రసాబాసలు, ఆందోళనలు జరిగాయన్నారు. ఇళ్లు, రేషన్‌కార్డులు, డ్వాక్రా, రైతు రుణాల మాఫీ తదితర విషయాలపై చంద్రబాబు మోసం చేసినట్లు ప్రజలు గుర్తించారని, అందుకే అధికారులను, ఆ పార్టీ నాయకులను నిలదీస్తున్నారని చెప్పారు. సమస్యలపై ప్రజలు నిలదీస్తున్నారంటే పాలనలో తెలుగుదేశం పార్టీ వైఫల్యం చెందినట్లేనని అన్నారు. పింఛన్లు, కాలనీ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు రథాలు పేరుతో ట్రాక్టర్లు ఇలా అన్నీ టీడీపీ కార్యకర్తలకు, నాయకులకే ఇచ్చారని ఆరోపించారు. గత నాలుగు విడతల్లో నిర్వహించిన జన్మభూమిలో ప్రజల నుంచి ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి? వీటిలో ఎన్ని పరిష్కరించారో? ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ కన్వీనర్ కిలారి త్రినాథ్, నాయకులు ఎర్ర జనార్దన, పెనుమజ్జి విష్ణు, తూలుగు కృష్ణ, పైల తవిటి నాయుడు, కొల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను అవమానించడం సిగ్గుచేటు

- వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని నాగ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తమ్మినేని చిరంజీవినాగ్

శ్రీకాకుళం అర్బన్: ప్రజలను అవమానించేలా ముఖ్యమంత్రి వ్యాఖ్యానించడం సిగ్గుచేటని వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. శ్రీకాకుళంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'వచ్చే ఎన్నికల్లో తనకు ఓటేయకపోతే ప్రజలే సిగ్గుపడాలి' అని చెప్పడం దారుణమన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న ప్రజాసంకల్ప పాదయాత్రకు లభిస్తున్న జనాదరణ చూసి ఓర్వలేకే ముఖ్యమంత్రి చంద్రబాబు సహనం కోల్పోయి ప్రజలపైనే నోరుపారేసుకుంటున్నారని దుయ్యబట్టారు. టీడీపీ ప్రభుత్వంలో నిరుద్యోగ యువత పెరిగినందుకా, రాజధాని పేరుతో భూములు ఆక్రమించుకుని దోచుకుంటున్నందుకా, దళిత మహిళను వివస్త్రను చేసి సభ్యసమాజం తలదించుకునేలా చేసినందుకా, మద్యం మాఫియా, ఇసుక మాఫియా, కాల్‌మనీ, సెక్స్‌రాకెట్ కుంభకోణం ఇలా ఎన్నో కుంభకోణాలు చేసినందుకా? ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. బాబుకు, టీడీపీకి బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని చెప్పారు. సమావేశంలో పార్టీ నేతలు ఎం.వి.స్వరూప్, పేడాడ అశోక్, కోరాడ రమేష్, సీపాన రామారావు తదితరులు పాల్గొన్నారు.

తప్పని తిప్పలు



పీఎన్ కాలనీలోని 3వ లైన్‌లో ఉన్న రేషన్ దుకాణం

- రేషన్ కోసం రెండు కిలోమీటర్లు నడవాల్సిందే
- సీపన్నాయుడుపేటలో కనీస మౌలిక సదుపాయాలు కరువు

శ్రీకాకుళం అర్బన్: నగర కార్పొరేషన్ పరిధిలోని 50వ డివిజన్ సీపాన్నాయుడుపేట ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. 50వ డివిజన్ పరిధిలోని సీపాన్నాయుడుపేటలో సుమారు 300 ఇళ్లు ఉండగా అందులో 1200 మంది జనాభా ఉంటున్నారు. శ్రీకాకుళం నగర కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్‌ల లాగానే 50వ డివిజన్‌లోని ప్రజలంతా అన్ని రకాల పన్నులు నగర కార్పొరేషన్‌కు చెల్లిస్తున్నారు. అయినా ఈ ప్రాంత ప్రజలకు మాత్రం అందుకు తగ్గ సదుపాయాలు కల్పించడం లేదు. ప్రజాప్రతినిధులకు, అధికారులకు వేడుకున్నా ఫలితం లేకపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రేషన్ కోసం 2 కిలోమీటర్లు నడవాల్సిందే..

సీపాన్నాయుడుపేట డివిజన్ పరిధిలో 450 రేషన్‌కార్డులు ఉన్నాయి. అయితే ఇక్కడ మాత్రం రేషన్ డిపో లేదు. ఈ ప్రాంత ప్రజలంతా రేషన్ సరకుల కోసం మహిళలు, వృద్ధులు 2 కిలోమీటర్ల మేర నడచి పీఎన్ కాలనీలో మూడో లైన్‌లో ఉన్న డిపోకు వెళ్లి రేషన్ విడిపించుకోవాల్సిందే. దీంతో వారంతా తీవ్ర ఆవేదన, ఆందోళన చెందుతున్నారు. పీఎన్ కాలనీలోని రేషన్‌డిపోను సీపాన్నాయుడుపేటలో ఏర్పాటు చేయాలని వారంతా కోరుతున్నారు. ఈ సమస్య చాలా కాలం నుంచి ఉందని, ఈ సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతూ ఎన్నోసార్లు ప్రజాప్రతినిధులకు, అధికారులకు వినతి రూపంలో ఇచ్చినప్పటికీ వారు పట్టించుకోలేదని చెబుతున్నారు. గతంలో రేషన్ డిపోలో బియ్యం, పంచదార, కందిపప్పు, నూనె, ఉప్పు, గోధుమపిండి, కారం, పసుపు తదితర నిత్యావసర వస్తువులు ఇచ్చేవారని, అవి తెచ్చుకునేందుకైనా వెళ్లాల్సి వచ్చేదన్నారు. అయితే గత కొన్ని నెలలుగా ఒక్క బియ్యం తప్ప మరే ఇతర సరకులూ ఇవ్వడం లేదని, ఒక్క బియ్యం కోసం అంతదూరం వెళ్లి తెచ్చేందుకు ఓపిక లేదని చెబుతున్నారు. మరో పక్క ఈ బియ్యం కూడా విడిపించకపోతే ఎక్కడ కార్డు రద్దయిపోతుందోనని ఆందోళన చెందుతూ అంతదూరం వెళ్లి విడిపిస్తున్నామని ఆ ప్రాంత ప్రజలు చెబుతున్నారు.



బోరునీరు సరఫరా అయ్యే ట్యాంక్

తాగునీటి సమస్య

సీపాన్నాయుడుపేటలో తాగునీటి సమస్య వెంటాడుతోందని ఆ ప్రాంత ప్రజలు చెబుతున్నారు. క్లోరినేషన్ చేసిన మంచినీరు కావాలని నగరపాలక సంఘానికి ఎన్నోసార్లు విన్నవించామన్నారు. అయితే 15 ఏళ్ల క్రితం సీపాన్నాయుడుపేటలో ఒక మంచినీటి ట్యాంకర్ నిర్మించారని, అయితే మున్సిపల్ వాటర్ మాత్రం అందులోకి రావడం లేదన్నారు. దీంతో ట్యాంకర్ వద్దే ఒక బోరు తవ్వి బోర్ వాటర్‌నే ఈ ప్రాంతం మొత్తానికి సరఫరా చేస్తున్నారని ప్రజలు చెబుతున్నారు. ఈ బోర్ వాటర్ తాగేందుకు పనికిరావడం లేదని, దీంతో మంచినీరు కోసం మంచినీటి క్యాన్‌లను ఆశ్రయించాల్సి వస్తోందని అంటున్నారు. తమ సమస్యలకు పరిష్కారం చూపాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

మారుమూల ప్రాంతం కంటే దారుణం



సీపాన్నాయుడుపేట నగరపాలక సంస్థ పరిధిలోని 50వ డివిజన్‌లో ఉన్నప్పటికీ మారుమూల ప్రాంతం కంటే అధ్వానంగా ఉంది. రేషన్ సరుకుల కోసం మా ప్రాంత ప్రజలంతా 2 కిలోమీటర్లు మేర వెళ్లి సరుకులు తెచ్చుకోవాల్సి వస్తోంది. దీనిపై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండాపోయింది. అలాగే మంచినీటికి కూడా ఈ ప్రాంతంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

– **సీపాన రామారావు**, వైఎస్సార్‌సీపీ 101వ బూత్ కన్వీనర్

రేషన్ తెచ్చేందుకు ఇబ్బందులు



50వ డివిజన్ పరిధిలో ఉండాల్సిన రేషన్‌డిపో 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న పీఎన్ కాలనీలో ఉంది. దీంతో ప్రతినెలా రేషన్ విడిపించుకోవాలంటే అంత దూరం నడవాల్సిందే. సీపాన్నాయుడు పేట నుంచి పీఎన్ కాలనీలోలోకి వెళ్లాలంటే ప్రధాన రోడ్డు దాటాల్సిందే. అలా దాటే సమయంలో ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. మా ఇబ్బందులను గుర్తించి రేషన్ డిపోను మార్చాలి.

– **సీపాన దాలినాయుడు**, స్థానికుడు

రేషన్ డిపో ఏర్పాటు చేయాలి



సీపాన్నాయుడుపేటలో రేషన్‌డిపో ఏర్పాటు చేయాలి. రేషన్ కోసం అంత దూరం వెళ్లాల్సి రావడంతో నడవలేని పరిస్థితి. గతంలో అయితే కార్డు పట్టుకుని ఎవరు వెళ్లినా రేషన్ ఇచ్చేవారు. ఇపుడు గతంలో మాదిరిగా లేదు. మిషన్‌లో వేలిముద్ర అంటూ కొత్తగా పెట్టారు. స్వయంగా నేను వెళితే తప్ప రేషన్ రాని పరిస్థితి. దీంతో చాలా ఇబ్బందులు పడుతున్నాను.

– **బెండి సత్యవతి**, స్థానికురాలు

మంచినీటి సదుపాయం కల్పించాలి



50వ డివిజన్ మొత్తానికి కుళాయిల ద్వారా నగరపాలకసంస్థ అందించే మంచినీరు రాదు. ఇక్కడ ఏర్పాటు చేసిన బోరుద్వారానే నీరు వస్తుంది. ఈ నీరు తాగేందుకు పనికిరాదు. తాగునీటి కోసం మంచినీటి క్యాన్‌లమీదే ఆధారపడాల్సి వస్తోంది.

– **ఎస్.హేమసుందర్**, స్థానికుడు

‘ప్రణాళికతోనే పక్కా ఏర్పాట్లు’

అరసవల్లి: రథసప్తమి సందర్భంగా ఆలయంలో లోపల, అలాగే ఇంద్ర పుష్కరిణి పరిసరాలు, ప్రధాన ద్వారం వరకు చేపట్టనున్న బారికేడ్లు తదితర ఏర్పాట్లన్నీ ఆలయ అధికారుల పూర్తి ప్రణాళికలతోనే చేపట్టాలని ఈఓ శ్యామలాదేవి ఆదేశించారు. దేవాదాయ శాఖ సిబ్బందితో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈనెల 24న రథసప్తమి ఉత్సవం జరగనున్న నేపథ్యంలో వీలైనంతలోగా ఆలయం లోపల స్టీల్ క్యూలైన్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టేందుకు చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. అలాగే ఆలయ పరిసరాల్లో బారికేడ్ల ఏర్పాటుకు టెండర్ ఖరారైందని, ఈ మేరకు గత పరిస్థితులకు అనుగుణంగా భక్తుల సౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు తయారు చేసి బారికేడింగ్ చేపట్టాలంటూ సహాయ ఇంజినీర్ విస్సును ఆదేశించారు. రంగుల పనుల్లో ఇబ్బందులున్నట్లు తన దృష్టికి వచ్చిందని, వెంటనే సక్రమంగా పనులు జరిగేలా చేయాలని సూచించారు.

కొత్తవంతెనపై విరిగిన పలకలు

శ్రీకాకుళం అర్బన్:

నగరంలోని డే అండ్ నైట్ కూడలి నుంచి విశాఖ వెళ్లే దారిలో కొత్త వంతెనపై పాదచారులు నడిచే పలకలు విరిగిపోయాయి. దీంతో పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం వాహనాలతో ఎంతో రద్దీగా ఉండే ఈ బ్రిడ్జి రోడ్డుపై పాదచారులు నడిచేందుకు ఏర్పాటు చేసిన పుట్‌పాత్‌పై వరుసగా నాలుగు పలకలు వరకూ విరిగిపోవడంతో పాదచారులు నడిచేందుకు అవకాశం లేకుండా పోయింది. పుట్‌పాత్‌పై విరిగిన పలకల స్థానంలో కొత్త పలకలు వేసి బాగుచేయాలని పాదచారులు కోరుతున్నారు.



కొత్తబ్రిడ్జి ఫుట్‌పాత్‌పై విరిగిన పలకలు

‘జన్మభూమి సభలకు హాజరుకావాలి’

శ్రీకాకుళం రూరల్: మండలంలో జరుగుతున్న జన్మభూమి–మా ఊరు సమావేశాలకు వైఎస్సార్ సీపీ నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు హాజరు కావాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు మూకళ్ల తాతబాబు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇదివరకు టీడీపీ వారు ఇచ్చిన హామీలను గుర్తు చేయాలని సూచించారు. రుణమాఫీ, నిరుద్యోగ భృతి, ఉద్యోగ అవకాశాలు, రూ.2లకే సుజలధార నీటిపథకం ప్రతీ అంశంపై నిలదీయాలని సూచించారు.

నేడు క్యాంపస్ ఇంటర్వ్యూలు

ఎచ్చెర్ల క్యాంపస్: శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం ఫైజల్ ఇండియా కంపెనీ ఆధ్వర్యంలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ జానకి రామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పాలిటెక్నిక్ డిప్లమో ఆరో సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులు, ఎలక్ట్రికల్, మెకానికల్, కంప్యూటర్స్, కెమికల్, ఫార్మశీ డిప్లమో విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. రాత పరీక్ష, బృంద చర్చలు, సాంకేతిక పరిజ్ఞాన పరీక్షల ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తారని చెప్పారు. ఉదయం 9 గంటల నుంచి కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.

సాక్షి సినిమా

సూర్యమహల్: హలో	జూమంజీ
చంద్రమహల్:	రామకృష్ణ: జవాన్
ఒక్క క్షణం	మారుతి: ప్రాజెక్టు జెడ్
ఎస్వీసీ: ఎంసీఏ	కిన్నెర: టూ కంట్రీస్
సరస్వతీమహల్:	కీర్తన: జూమంజీ



కాలువపై పలకలు లేని దృశ్యం

అధ్వానంగా కాలువలు

అరసవల్లి: ప్రముఖ పుణ్యక్షేత్రం అరసవల్లిలో పలు వీధుల్లోని కాలువలు మరీ అధ్వానంగా మారాయి. నిత్యం వేలాది మంది భక్తులు ఆదిత్యుడిని దర్శించుకునేందుకు వస్తుంటారు. అయితే ఆలయానికి వస్తున్న మార్గంలోనే కాలువల పలకలు అధానంగా ఉండడంతో భక్తులు ఇబ్బంది పడుతున్నారు. కాలువల్లో చెత్త పేరుకుపోవడంతో దుర్వాసనలతో భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే కాలువలపై పలకలు సక్రమంగా లేకపోవడంతో పలు ప్రమాదాలు జరిగాయి. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు స్పందించి కాలువలపై పలకలు వేయించాలని భక్తులు, స్థానికులు కోరుతున్నారు.

ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?




యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల



సరూప త్రిభుజాలు

సమస్యలు-సమాధానాలు

1. 4 మీటర్లు, 6 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు 25 మీటర్ల దూరంలో నిటారుగా ఉన్నాయి. మొదటి స్తంభం కొనను రెండో స్తంభం పాదంతో, రెండో స్తంభం కొనను మొదటి స్తంభం పాదంతో కలిపే రేఖల ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?



జ. రెండు స్తంభాల ఎత్తులు AB = 4 మీ, CD = 6 మీ. అనుకోండి. భూమి నుంచి ఖండన బిందువు ఎత్తు PQ= z మీ. అనుకుంటే

ΔPQB, ΔCDBల్లో $\underline{|B} = \underline{|B}$ (ఉమ్మడి కోణం)

$\underline{|BQP} = \underline{|BDC} = 90^\circ$

కో.కో. నియమం ప్రకారం

ΔPQB ~ ΔCDB అవుతుంది.

అప్పుడు

$\frac{BQ}{BD} = \frac{PQ}{CD} = \frac{z}{6}$ —— (1) ఇదేవిధంగా

ΔPQD~ΔABD

అని చూపొచ్చు. అప్పుడు

$\frac{QD}{BD} = \frac{PQ}{AB} = \frac{z}{4}$ —— (2)


1, 2 లను కలిపితే $\frac{BQ}{BD} + \frac{QD}{BD} = \frac{z}{6} + \frac{z}{4}$

$\Rightarrow \frac{BQ+QD}{BD} = z\left(\frac{1}{6}+\frac{1}{4}\right)$

$\Rightarrow \frac{BD}{BD} = z\left(\frac{2+3}{12}\right) \Rightarrow 1 = z\left(\frac{5}{12}\right)$

$\Rightarrow z = \frac{12}{5} \times 1 = 2.4$ మీ.


■ **గమనిక:** ఈ సమస్యను పోలి ఉన్న సమస్య.. AB, CD, PQలు BDకి గీసిన లంబాలు AB=x, CD= y, PQ=z అయితే $\frac{1}{x}+\frac{1}{y}=\frac{1}{z}$ అని చూపండి అనే సమస్యతో పోలి ఉంటుంది.




2. ΔABCలో DE||BC, $\frac{AD}{DB} = \frac{3}{4}$, AC=15 సెం.మీ., అయితే AE విలువ ఎంత?

3. ΔABCలో DE||BC, AD= 4x–3, AE=8x–7, BD= 3x–1, CE= 5x–3 అయితే x విలువ కనుగొనండి.

4. కింది పటంలో AB||CD||EF, AB = 7.5 సెం.మీ. DC = y సెం.మీ., EF = 4.5 సెం.మీ., BC = x సెం.మీ. అయితే x, y విలువలు కనుగొనండి.



5. కింది పటంలో A, B, Cలు వరుసగా OP, OQ, ORలపై బిందువులు. AB||PQ, AC||PR అయితే BC||QR అని చూపండి.



పైథాగరస్ సిద్ధాంతం (బౌధాయన సిద్ధాంతం)


'లంబకోణ త్రిభుజంలో కర్ణం మీద వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానం.'

విపర్యయంగా 'ఒక త్రిభుజంలో ఒక భుజం మీద వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానమైతే అది లంబకోణ త్రిభుజం.'

లంబకోణ త్రిభుజం ΔABCలో

∠B =90^0 అయితే..


$(AC)^2 = (AB)^2+(BC)^2$



మాదిరి ప్రశ్నలు

1. 5 మీటర్లు, 12 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు నిటారుగా ఒక చదునైన నేలపై ఉన్నాయి. భూమిపై ఆ రెండు స్తంభాల అడుగు భాగాల మధ్య దూరం 12 మీటర్లు అయితే ఆ రెండు స్తంభాల పై భాగాల మధ్య దూరం ఎంత?

జ.



AB, CD రెండు స్తంభాలు అనుకుంటే..

దత్తాంశం ప్రకారం AB = 5 మీ., CD = 12 మీ.

నేలపై స్తంభాల మధ్య దూరం CD = 24 మీ.

పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం

AC = x మీ. అనుకుంటే..

పటం నుంచి AE = 24 మీ.,

CE = CD–DE =12 – 5 = 7 మీ.


లంబకోణ త్రిభుజం ΔAECలో పైథాగరస్ సిద్ధాంతం ప్రకారం

$x^2 = 24^2 + 7^2 \Rightarrow x^2 = 24^2 + 7^2$

$\Rightarrow x^2 = 625 \Rightarrow x = 25$

∴ పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం = 25 మీ.

2. లంబకోణ త్రిభుజం ABCలో లంబకోణ శీర్షం C వద్ద ఉంది. P, Qలు వరుసగా AC, BCలపై ఉన్నాయనుకోండి. అయితే $AQ^2+BP^2= AB^2+PQ^2$ అని చూపండి.



జ. లంబకోణ త్రిభుజాలు ΔACQ, ΔPCB ల నుంచి

$(AQ)^2=(AC)^2 + (QC)^2$,

$(BP)^2 = (BC)^2 + (CP)^2$


$\Rightarrow (AQ)^2 + (BP)^2 = [(AC)^2+(QC)^2]$
$+ [(BC)^2+ (CP)^2] =$

$[(AC)^2+(BC)^2] + [(QC)^2+(CP)^2]$

$= AB^2 + PQ^2$

(∵ లంబకోణ త్రిభుజం ABC, PQC ల నుంచి $AB^2= AC^2+BC^2$, $PQ^2= PC^2+ QC^2$)

3.



పై రాంబస్‌లోని రెండు కర్ణాలు వరుసగా 24 సెం.మీ., 10 సెం.మీ. అయితే దాని భుజం పొడవు కనుక్కోండి.

జ. రాంబస్‌లో కర్ణాల వర్గాల మొత్తం.. భుజాల వర్గాల మొత్తానికి సమానం. అంటే..

$(AC)^2+(BD)^2 =$

$(AB)^2+(BC)^2+ (CD)^2 +(DA)^2$

రాంబస్‌లో AB= BC= CD=DA కాబట్టి

$(AC)^2+(BD)^2=$

$(AB)^2+(AB)^2+(AB)^2+(AB)^2 = 4AB^2$

$\Rightarrow (24)^2+(10)^2= 4(AB)^2$


$\Rightarrow 576+100 = 4(AB)^2$

$\Rightarrow 676 = 4(AB)^2 \Rightarrow 169 = (AB)^2$

∴AB = 13 సెం.మీ.

4. 5 సెం.మీ., 12 సెం.మీ., 13 సెం.మీ. భుజాల పొడవులుగా ఉన్న త్రిభుజం ABCలో 13 సెం.మీ. పొడవు ఉన్న భుజానికి దాని ఎదుటి శీర్షం నుంచి గీసిన లంబం పొడవు కనుక్కోండి.

జ. 5, 12, 13 సెం.మీ. భుజాల పొడవులుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుంది. (∵$13^2 = 5^2 +12^2$)



AB =13 సెం.మీ., BC = 5 సెం.మీ.,

AC=12 సెం.మీ. అయినట్లు

ABC ఒక లంబకోణ త్రిభుజం అనుకోండి.

13 సెం.మీ. పొడవున్న భుజానికి



గీసిన లంబం CD = p సెం.మీ. అనుకోండి.

ΔABC వైశాల్యం$=\frac{1}{2}$ భూమి × ఎత్తు

$=\frac{1}{2}\times BC\times AC = \frac{1}{2}\times5\times12 = 30cm^2$

ΔABC వైశాల్యం$=\frac{1}{2}$ భూమి×ఎత్తు

$=\frac{1}{2}\times AB\times CD = \frac{1}{2}\times13\times p$


$\Rightarrow \frac{1}{2}\times13\times p = 30 \quad \Rightarrow p = \frac{60}{13}$

= 4.6 సెం.మీ. (సుమారుగా)

5. కింది పటం నుంచి

i) pc= ab,


ii) $\frac{1}{p^2} = \frac{1}{a^2} + \frac{1}{b^2}$ అని చూపండి.



6. ఒక సమబాహు త్రిభుజంలో భుజాల వర్గాల మొత్తానికి 3 రెట్లు, ఆ త్రిభుజం మధ్య గతాల వర్గాల మొత్తానికి 4 రెట్లకు సమానమని చూపండి.

7. లంబకోణ త్రిభుజం ΔABCలో $\underline{|B} = 90^\circ$ AD, CEలు మధ్యగత రేఖలు AC= 5 సెం.మీ.,

$AD = \frac{3\sqrt{5}}{2}$ అయితే CE విలువ కనుక్కోండి.



8. (a–1) సెం.మీ. 2√a సెం.మీ. (a+1) సెం.మీ. భుజాలుగా ఉన్న త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా?

9. 5 మీ, 12 మీ, 13 మీ. భుజాలుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా? కారణాలు చెప్పండి.

Affixation is the process of adding..



R. Srinivasa Rao
Senior Faculty, Hyderabad



AFFIXATION

An affix is used to alter the meaning or form of a word. It can be either a Prefix or a Suffix.

Definition: Affixation is the process of adding a morpheme - or affix - to a word to create either a different form of that word or a new word with a different meaning.

The two primary kinds of 'Affixation' are prefixation, the addition of a prefix, and suffixation, the addition of a suffix, while clusters of affixes can be used to form complex words.

Prefixes: A prefix is a letter or group of letters attached to the beginning of a word that partly indicates its meaning.

Prefix	*Meaning*	*Examples*
A	Not	Amoral, Apolitical, Atypical
Anti	Against, Opposite of	Antiseptic, Anti-American, Antinuclear, Anti climax, Antiaircraft, Antibody
Bi	Two	Bicycle, Bisect, Bilingual
Co	With, Together	Copilot, Co-worker, Coexist, Co-author
De	Down, Off	Devalue, Deactivate, Degrade, Delink
Dis	Opposite of	Ddisappear, Disagreeable, Disbar, Disagree, Dislike, Disobey
En	Put into, Cover with	Enclose, Entangle, Enslave, Encase
Ex	Former	Ex-president, Ex-serviceman
Hyper	Over, More, Beyond	Hyperactive, Hypersensitive, Hypercritical
Il, Im, In, Ir	Not, Without	Illegal, Illogical, Immoral, Immeasurable, Inconsiderate, Incurable, Irresponsible
Omni	All, Every	Omnivorous, Omniscient, Omnipotent, Omnipresent
Post	After	Postmortem, Posterior, Postscript
Tri	Three	Tricycle, Triangle, Triathlon
Over	Too much, Across	Over-confident, Over-populated
Un	Opposite	Unhappy, Unfair, Untrue
Vice	Next in rank	Vice-president, Vice-principal, Vice-chancellor, Vice-admiral

Note: The difference between prefixes and suffixes is that while prefixes do not change word class (noun to verb or adjective to noun) etc. suffixes mostly change the word class.

డీఎస్సీ
ఇంగ్లిష్
ప్రత్యేకం

Previous and Model Questions

1. Identify the correct suffix for the words given below: *(AP TET - 2015)*

Word	*Suffix*
(a) Doubt	(i) ness
(b) High	(ii) ful
	(iii) ment

1) (a)-(ii), (b)-(iii)
2) (a)-(iii), (b)-(ii)
3) (a)-(ii), (b)-(i)
4) (a)-(iii), (b)-(iii)

A: (3) Doubtful, Highness.

EXERCISE - I

1. Identify the correct suffixes for the words given below:

Word	*Suffix*
(a) Remark	(i) ise
(b) Discover	(ii) let
(c) Book	(iii) ify
(d) Popular	(iv) able
(e) Pure	(v) y

1) (a) - (ii), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (v)
2) (a) - (iv), (b) - (i), (c) - (ii), (d) - (iii), (e) - (v)
3) (a) - (iv), (b) - (v), (c) - (ii), (d) - (i), (e) - (iii)
4) (a) - (iv), (b) - (i), (c) - (v), (d) - (iii), (e) - (ii)

A: (3)

EXERCISE - II

1. Identify the correct suffixes for the words given below.

Word	*Suffix*
(a) Virtue	(i) ize
(b) Love	(ii) ive
(c) Terror	(iii) able
(d) Abuse	(iv) ful
(e) Thank	(v) ous

1) (a) - (v), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (ii)
2) (a) - (v), (b) - (iii), (c) - (i), (d) - (ii), (e) - (iv)
3) (a) - (iii), (b) - (iv), (c) - (i), (d) - (ii), (e) - (v)
4) (a) - (iii), (b) - (v), (c) - (i), (d) - (iv), (e) - (ii)

A: (2)

Suffixes: A suffix is a letter or group of letters added at the end of a word to make a new word.

1. The following adjectives get converted into nouns by adding certain suffixes which change the word class of the basic word.

Adjective	*Suffix*	*Noun*
Free	-dom	Freedom
Wise	-dom	Wisdom
Important	-ance	Importance
Permanent	-ence	Permanence
False	-hood	Falsehood
Active, Civil, Human, Real	-ity	Activity, Civility, Humanity, Reality
Dark, Happy, Mad	-ness	Darkness, Happiness, Madness
Hard	-ship	Hardship
Long, Strong	-th	Length, Strength

2. Here are some examples of a verb getting converted into a noun.

Verb	*Suffix*	*- Noun*
Leak	-age	Leakage
Shrink	-age	Shrinkage
Waste	-age	Wastage
Arrive, Refuse	-al	Arrival, Refusal
Accept, Appear	-ance	Acceptance, Appearance
Assist, Inhabit	-ant	Assistant, Inhabitant
Build, Meet, Teach	-ing	Building, Meeting, Teaching

3. Here are a few examples of a noun forming a new word which is also a noun.

Noun	*Suffix*	*Noun*
King	-dom	Kingdom
History	-ian	Historian
Hero	-ism	Heroism
Drama, Motor	-ist	Dramatist, Motorist

4.

Adjective	*Suffix*	*Verb*
Cheap, Deep, Sharp	-en	Cheapen, Deepen, Sharpen
Just, Pure	-ify	Justify, Purify

5.

Noun	*Suffix*	*Verb*
Length	-en	Lengthen
Strength	-en	Strengthen
Class	-ify	Classify
Apology	-ise	Apologise

6.

Noun	*Suffix*	*Adjective*
Comfort	-able	Comfortable
Culture	-al	Cultural
Element	-ary	Elementary
Point	-end	Pointed
Gold	-en	Golden
Beauty	-ful	Beautiful
Help	-ful	Helpful
Sense	-ible	Sensible

7.


Verb	*Suffix*	*Adjective*
Read	-able	Readable
Resist	-ant	Resistant
Digest	-ible	Digestible
Prohibit	-ive	Prohibitive

8.


Adjective	*Suffix*	*Adverb*
Happy	-ly	Happily
Foolish	-ly	Foolishly
Melodious	-ly	Melodiously
Great	-ly	Greatly
Artistic	-ly	Artistically

అంకెలు కలపండి రంగులు వేయండి






పక్కన కింద ఇచ్చిన బొమ్మల పేర్ల మొదటి అక్షరాలను వాటి పైన ఉన్న ఖాళీ గళ్లలో రాయండి. పక్కనే ఉన్న కొంగ పేరు ఇంగ్లీషులో వస్తుంది. కనుక్కోండి. →



గుర్తించండి


కింద మధ్యలో ఉన్న రంగుల బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి. ↓





పైన ఉన్న A కింద ఉన్న Z దగ్గరకు వెళ్లాలి. దారి చూపండి.

కింద ఇచ్చిన గుడ్డులోనుంచి వస్తున్న బాతు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



జవాబులు: కనుక్కోండి: Flamingo గుర్తించండి: F

నాన్నా చెప్పవా

సౌర మండలానికి అవతల అన్నీ పెద్ద గ్రహాలే ఉంటాయా?




మన సౌరమండలంలో సూర్యుని చుట్టూ నిర్దిష్ట కక్ష్యలలో పరిభ్రమిస్తూ 8గ్రహాలు, 166కు పైగా ఉపగ్రహాలు, కొన్ని మరుగుజ్జు గ్రహాలు, కొన్ని వేల కోట్ల సంఖ్యలో ఆస్టరాయిడ్లు, తోక చుక్కలు, ఉల్కలు వంటి ఖగోళ నిర్మాణాలు, ఇంకా అపారమైన నక్షత్ర ధూళి ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. మన సౌరమండలానికి వెలుపల కూడా ఇతర నక్షత్రాల వద్ద ఇలాంటి ఖగోళ నిర్మాణాలు ఉండి ఉండవచ్చునని అంచనా వేసిన శాస్త్రజ్ఞులు, ఆ దిశగా, అంటే అలాంటి వాటి ఉనికిని కనుగొనే దిశగా తమ ప్రయత్నాలను ఏనాడో మొదలుపెట్టారు.

1995లో తొలిసారిగా సౌరమండలానికి వెలుపల వేరే నక్షత్రం చుట్టూ తిరిగే ఒక గ్రహాన్ని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. దీనికి '51 Pegasi B' అని పేరు పెట్టారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా వేరే నక్షత్రాల చుట్టూ పరిభ్రమించే అలాంటి 200కు పైగా గ్రహాలను శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. అయితే ఇటీవల కనుగొన్న ఒక గ్రహాన్ని తప్పించి మిగతా వాటినన్నింటినీ పరోక్ష పద్ధతిలోనే కనుగొనడం జరిగింది. ఒక నక్షత్రం చుట్టూ పరిభ్రమించే ఒక గ్రహం దాని పరిభ్రమణంలో భాగంగా అప్పుడప్పుడూ ఆ నక్షత్రానికి అడ్డుగా వచ్చి, దాని కాంతిని కొంచెం మందగింప జేస్తుంది. సరిగ్గా దీనిని, ఇలాంటి మరి కొన్ని కారణాలను ఆధారంగా చేసుకునే శాస్త్రజ్ఞులు ఇతర నక్షత్రాలకు సంబంధించిన గ్రహాలను కనుగొంటున్నారు.

ఇప్పటి వరకు శాస్త్రజ్ఞులు కనుగొన్న ఇతర నక్షత్రాల గ్రహాలన్నీ మన గురుగ్రహం, లేదా అంతకన్నా ఎంతో పెద్దగా ఉండడం విశేషం. ఇటీవల శాస్త్రజ్ఞులు ప్రత్యక్ష పద్ధతిలో (ఫొటోల ద్వారా) కనుగొన్న ఓ గ్రహం మన గురుగ్రహం అంత పెద్దగా ఉండటమే గాక, దీనికి 8 రెట్లు ఎక్కువ ద్రవ్యరాశితో వుంది.

ఏ నక్షత్రానికి చెందిన గ్రహాలైనా, మన సౌరమండలానికి చాలా దూరంగా (కొన్ని వేల కోట్ల మైళ్ళు) ఉండే కారణంగా కేవలం భారీ సైజులోను,, అధిక ద్రవ్యరాశితోను వుండే గ్రహాలు మాత్రమే మన కంటపడుతున్నాయని, మన సాంకేతిక విజ్ఞానం మరింత అభివృద్ధి చెందినప్పుడు సుదూర ప్రాంతాలలో ఉండే చిన్న చిన్న గ్రహాలను కూడా కనిపెట్టడానికి వీలవుతుందని శాస్త్రజ్ఞులు అంటున్నారు.

కింద ఉన్న రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.







కళల సంక్రాంతి



అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీకాకుళం రూరల్: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాత్రి స్థానిక బాపూజీ కళామందిర్‌లో రాష్ట్ర సాంస్కృతిక శాఖ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

కార్యక్రమంలో మహాగణపతి పాటకు జేవైఎన్ అంబిక చేసిన రింగ్‌డాన్స్ అలరించింది. అలాగే భారతి, యోగాంబిక, శ్రావణి, భార్గవిలు కలిసి జన్మభూమి సం బరాలకు స్వాగతం పలుకుతూ చేసిన కూచిపూడి నృత్యం, సంక్షేమ కార్యక్రమాలపై చేసిన క్లాసికల్ డ్యాన్సులు ఆకట్టుకున్నాయి. విజయనగరానికి చెందిన ఇంద్రజాలికులు శ్యామ్ అద్భుత ప్రదర్శన చేశారు.

రెడ్డి కుటుంబానికి లక్ష్మీపార్వతి పరామర్శ

పాతపట్నం: పాతపట్నంలో ఇటీవల మృతి చెందిన ఉమామహల్ యాజమాని సబ్బు జయప్రకాష్ రెడ్డి కుటుంబాన్ని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకురాలు నందమూరి లక్ష్మీపార్వతి మంగళవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, మృతిపై కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆమెతో పాటు పార్టీ మండల అధ్యక్షుడు రెగేటి షణ్ముఖరావు, జిల్లా మహిళా ప్రధానకార్యదర్శి కుప్పిలి జానకమ్మ, పీవీవీ కుమార్, మద్ది నారాయణరావు ఉన్నారు.

నేడు 110 మత్స్యకార గ్రామాల్లో పాఠశాలలు బంద్

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): జిల్లాలో 110 మత్స్యకార గ్రామాల్లో గల సుమారు 60కి పైగా ఉన్న పాఠశాలలు బుధవారం బంద్ చేయనున్నట్లు మత్స్యకార ఎస్టీ సాధన సమితి కన్వీనర్ దూడ సుధాకర్, చింతపల్లి సూర్యనారాయణ, మోస ఫల్గుణరావు, మూగి రామారావు, మూగి శ్రీరాములు, గురుమూర్తి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబునాయుడు మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చి దాదాపుగా నాలుగేళ్లు కావస్తున్నా నేటికీ చేర్చకపోవడం దారుణమని పేర్కొన్నారు. మాఊరు– జన్మభూమి కార్యక్రమానికి వస్తున్న ముఖ్యమంత్రికి తమ డిమాండ్‌ను తెలియజేసేందుకు స్కూళ్లన్నీ బంద్ చేస్తున్నామని తెలిపారు. మత్స్యకారులంతా సహకరించాలని కోరారు.

జాతీయ సీనియర్స్ బాక్సింగ్ పోటీలకు రవిచంద్రిక



బి.రవి చంద్రిక

శ్రీకాకుళం న్యూకాలనీ: జాతీయ సీనియర్స్ బాక్సింగ్ పోటీలకు బి.రవిచంద్రిక ఎంపికైంది. హర్యానాలోని రోతక్‌లో ఈ నెల 5 నుంచి 12వ తేదీ వరకు జరగనున్న ఆలిండియా సీనియర్ మహిళల బాక్సింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో ఆమె పాల్గొననుంది. బాక్సింగ్ తోపాటు కర్రసాము, కత్తిసాములో ప్రావీణ్యం సాధించిన రవిచంద్రిక పలు రాష్ట్ర, జాతీయస్థాయిలో పతకాల పంట పండిస్తోంది.

తండ్రి బీఏ లక్ష్మణ్‌దేవ్ పర్యవేక్షణలో శిక్షణ పొందుతోంది. రవిచంద్రిక ఎంపికపై శ్రీకాకుళం జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.అనంతలక్షణ్‌దేవ్, కోచ్ ఉమామహేశ్వరరావు, డీఎస్‌డీఓ బి.శ్రీనివాస్‌కుమార్, ఒలింపిక్, పీఈటీ సంఘ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జాతీయ స్థాయి లగోరి క్రీడలకు టెక్కలి క్రీడాకారులు

టెక్కలి: ఈ నెల 5 నుంచి 7 వరకు మంగళూరులో జరగబోయే జాతీయ స్థాయి లగోరి పోటీలకు టెక్కలి మండలం నుంచి 8 మంది క్రీడాకారులు వెళ్తున్నట్లు లగోరీ క్రీడల జిల్లా అసోషియేషన్ కార్యదర్శి బి.నారాయణరావు మంగళవారం తెలిపారు. గణేష్ (ఆదర్శ స్కూల్), జి.తిరుమలరావు(జెడ్పీహెచ్‌ఎస్, లింగాలవలస), సాహితి(జెడ్పీహెచ్‌ఎస్, బూరగాం), అనూష, ధరణి (జెడ్పీహెచ్‌ఎస్, జాడుపల్లి, చాపరా, మెళియాపుట్టి మండలం), వి.శ్రావ్య(అమ్మఒడి), సీతాకుమారి(భగవాన్‌పురం), సంధ్య(మధర్‌థెరిసా) తదితర పాఠశాలలకు చెందిన విద్యార్థులకు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు నారాయణరావు పేర్కొన్నారు.

జాతీయ స్థాయి సపక్‌తక్రా పోటీలకు సిక్కోలు వాసి



డీఎస్‌డీఎస్ పట్నాయక్‌ను అభినందిస్తున్న న్యూసెంట్రల్ స్కూల్ యాజమాన్య ప్రతినిధులు, సిబ్బంది

శ్రీకాకుళం న్యూకాలనీ: జాతీ య స్థాయి సబ్–జూనియర్ సపక్‌తక్ర చాంపియన్‌షిప్ పోటీలకు జిల్లాకు చెందిన డీఎస్‌డీఎస్ పట్నాయక్ ఎంపికయ్యాడు. శ్రీకాకుళం న్యూసెంట్రల్ స్కూల్‌లో 9వ తగరతి చదువుతున్న డీఎస్‌డీఎస్ పట్నాయక్ అనంతపురం జిల్లా ఉరవకొండ వేదికగా డిసెంబర్ 9, 10 తేదీల్లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించడంతో జాతీయ ప్రాబబుల్స్‌కు ఎంపిక చేశారు. దీనిపై న్యూసెంట్రల్ స్కూల్(ఎన్‌సీఎస్) చీఫ్ ప్యాట్రన్ పి.జగన్మోహనరావు, పాఠశాల ప్రిన్సిపాల్ బలివాడ మల్లేశ్వరరావు, పాఠశాల ఎండి కె.రామాదేవి, డైరెక్టర్లు పి.శ్రీకాంత్, పి.శ్రీదేవి, కోఆర్డినేటర్లు వైవీఎస్ఎన్ మూర్తి, డీవీఎన్ పట్నాయక్, ఫిజికల్ డైరెక్టర్ ఎం.వెంకటరావు, సపక్‌తక్ర అసోసియేషన్ అధ్యక్షులు ఎమ్మెస్సార్ కృష్ణమూర్తి, కార్యదర్శి, కోచ్ జి.అర్జున్‌రావురెడ్డి, డీఎస్‌డీఓ బి.శ్రీనివాస్‌కుమార్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.




అవ్వకు ఓదార్పు..


భరోసానిస్తూ..


బాదంపప్పును స్వీకరిస్తూ..


ఊరికి పండగొచ్చింది.. వాల్మీకిపురంలో స్వాగత తోరణాలు


ధైర్యాన్నిస్తూ..

బ్రహ్మరథం.. వాల్మీకిపురంలో రాష్ట్ర ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలుకుతున్న ప్రజలు, అభిమానులు

Praja Sankalpa Yaatra

అన్నను చూడాలని..


ఆయిల్ ట్యాంకర్‌పైకి ఎక్కిన అభిమానులు

అభిమాన రథం


బస్సుపై నుంచి అభివాదం చేస్తూ..

కొండంత సంతోషం



వాల్మీకిపురం సమీపంలో...

గూడు కట్టిన ఆప్యాయత


జనసేతను చూసేందుకు భవనంపైకి చేరుకున్న ప్రజలు


వెల్లివిరిసిన ఆనందం..

అలుపెరుగని అడుగులు



ఉద్యోగ భద్రత లేని ఉపాధ్యాయులు
వేతన అగచాట్లతో సంఘమిత్రలు
గిట్టుబాటు ధరలేని రైతులు
హంద్రీ–నీవా కోసం ఎదురు చూస్తున్న జనాలు
జననేతను కదిలించిన పడమట అంశాలు

అలుపెరుగని యాత్రలో..
50 రోజుల ప్రయాణంలో..
700 కిలోమీటర్లు దాటిన తరుణంలో..
జనం అడుగడుగునా నీరాజనాలు పలికారు.
ప్రజాసంకల్ప యాత్రికుడు జగన్‌మోహన్‌రెడ్డికి
మంగళవారం బ్రహ్మరథం పట్టారు.


పూలవాండ్లపల్లె శివారులో వినతులు అందుకుంటూ..


అన్నయ్యతో ఆత్మీయ సెల్ఫీ


సమస్యలు తెలుసుకుంటున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

అన్నదాత నవ్వాలి..
కాశీరావు పేటలో జనసేత వెంట నడుస్తున్న రైతన్న

• ఆనంద హేల


వాల్మీకిపురం సమీపంలో అభిమానుల సందడి

• మమతానురాగం


జగనన్నను కలసిన అక్కాచెల్లెమ్మలు


ఆత్మీయ స్పర్శ.. జననేతతో కరచాలనం చేస్తూ..


అన్నొస్తున్నాడని.. వాల్మీకిపురంలో స్వాగతం పలికేందుకు నిరీక్షణ

కష్టాలు తెలుసుకుంటూ..


వాల్మీకిపురంలో సమస్యలు విన్నవిస్తున్న సోదరి

తీపి జ్ఞాపకం


జననేతతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

అక్షర స్వాగతం


అన్నయ్యకు పూల స్వాగతం

ఆత్మీయ పలకరింపు


కాశిరావుపేటలో అక్కాచెల్లెమ్మలను పలుకరిస్తూ..

హద్దులు దాటిన అభిమానం


జననేతతో కర్ణాటక రాష్ట్ర బస్సు కండక్టర్

ఉద్యోగ భద్రత కల్పించాలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలల్లో (ఏపీఆర్ఎస్) కాంట్రాక్టు రిసోర్స్ టీచర్స్ (సీఆర్‌టీ)గా పనిచేస్తున్న ఉపాధ్యాయుల్ని క్రమబద్ధీకరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వాల్మీకిపురానికి చెందిన అరుణకుమారి, సోఫియాబేగం తదితరులు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మంగళవారం ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా వాల్మీకిపురం వద్ద వారు ఆయనను కలిసి సమస్యలు ఏకరువు పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఆర్‌టీలకు బేసిక్ వేతనాలు ఫిక్స్ చేసిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డిదేనన్నారు. రాష్ట్రంలో ఉన్న 76 గురుకుల పాఠశాలల్లో 236 మంది సిబ్బంది 2001 నుంచి సీఆర్‌టీలుగా పనిచేస్తున్నారని, తమను రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం చొరవ చూపడం లేదని వాపోయారు.– చిత్తూరు అర్బన్



జననేతను చూడాలని..

వాల్మీకిపురంలో సురేష్‌కు చిన్న హోటలే జీవనాధారం. రెండు నెలల క్రితం మధుమేహ వ్యాధి ఎక్కువ కావడంతో చికిత్స కోసం కుటుంబ సభ్యులు అతన్ని బెంగళూరులోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో అతని కుడికాలును వైద్యులు తొలగించారు. అక్కడే చికిత్స పొందుతున్న సురేష్‌కు మంగళవారం తమ ఊర్లోకి జననేత వస్తున్నారని తెలిసింది. ఒక్కసారైనా తమ అభిమాన నాయకుడు జగన్ మోహన్‌రెడ్డిని చూడాలని నిశ్చయించుకున్నాడు. కుటుంబ సభ్యులపై ఒత్తిడి పెంచి సోమవారమే ఇంటికి చేరుకున్నాడు. జగనన్నను కలిసి తన ముచ్చట తీర్చుకున్నాడు. ఇది తన జీవితంలో చిరకాలం గుర్తుండిపోతుందని సంతోషం వ్యక్తం చేశాడు.



దేశయ్య సంతోషం!

‘‘నేను పుట్టు గుడ్డివాడిని. జనాల బాధల్ని తెలుసుకునేందుకు ఎక్కడి నుంచో జగనన్న వస్తా ఉండాడని తెలుసుకున్నా. ఆయన్ను ఎట్టా చూడలేను. కనీసం ఆ సామి గొంతు వింటే సాలనుకున్నా. కానీ అన్న నన్ను తాకినాడు. నాతో మాట్లాడినాడు. నా బాగోగులు అడిగినాడు. ఇంతకన్నా ఏం కావాలి సామీ..’’ అంటూ వాల్మీకిపురానికి చెందిన దేశయ్య తన సంతోషాన్ని వ్యక్తంచేశారు. ఆయన తన పిన్ని ఈశ్వరమ్మతో కలిసి రోడ్డు పక్కన నిలబడి జననేత కోసం ఎదురు చూస్తున్నాడు.. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా అటువైపు వెళుతున్న జగన్‌మోహన్ రెడ్డి తన దగ్గరకు వచ్చి హత్తుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడంతో ఆయన పట్టరాని ఆనందానికి లోనయ్యారు.



పరిహారం ఇవ్వలేదన్నా

‘‘అన్నా.. మాకుండేదే 30 గుంటలు. పొలాల్లో రోడ్డు వేయాలి.. భూములు తీసుకుంటామని అధికారులు నోటీసులిచ్చారన్నా. భూమికి ఎంత పరిహారం ఇస్తారు.. ఎప్పుడిస్తారు..? అని కూడా చెప్పలేదు..’’ అంటూ మదనపల్లె రూరల్ మండలంలోని అండవారి పల్లెకు చెందిన సుజాత తదితరులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. పూలవాండ్లపల్లె సమీపంలో వారు జననేతను కలిశారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పంట పొలాలు తీసుకుంటున్నారని, దీనికి ప్రత్యామ్నాయంగా తమకు మరెక్కడైనా భూములతో పాటు పరిహారం కూడా ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.



ఊరి చివరనే పూరిపాకలు

‘సామీ మాది ఊరి బయట ఉన్న ఎస్సీ కాలనీ. పదిహేనేళ్లకు పైగా ఇక్కడే ఉన్నాం. రోడ్లు లేవు. నీళ్లు రావు. చాలా మందికి సొంతిళ్లు కూడా లేవు’ అంటూ మదనపల్లె రూరల్‌కు చెందిన సుగుణ ఇతర మహిళలు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించుకున్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా తమ ఊరి చివర వేచి ఉన్న మహిళల్ని జగన్‌మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. కొంత దూరం ఆయనతో కలసి నడిచిన మహిళలు గ్రామంలోని సమస్యల్ని వివరించారు. ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించాలన్నారు.

